శ్రీకాకుళంలో నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

మోగనున్న బడి గంట

- నేడు పాఠశాలల పున:ప్రారంభం
- వారం రోజుల పాటు ఒంటిపూట బడులు
- పూర్తిస్థాయిలో చేరని పాఠ్య పుస్తకాలు
- అవసరం మేర రాని జగనన్న కిట్లు

నెలన్నర తర్వాత బడి గంట మోగనుంది. గత నెల ఒకటో తేదీ నుంచి ఈనెల 11వ తేదీ వరకు సెలవుల అనంతరం సోమవారం తరగతులు ప్రారంభం కానున్నాయి. ఎండలు దంచికొడుతుండడం, వడగాలుల తీవ్రత నేపథ్యంలో వారం రోజుల పాటు ఒంటి పూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం 7.30 గంటలకు మొదలు పెట్టి 11.30 గంటలతో ముగించాలని విద్యాసంస్థలను ఆదేశించింది. పాఠశాలల పున:ప్రారంభమవుతున్నా పాఠశాలలకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు చేరలేదు. జగనన్న కిట్లదీ అదే పరిస్థితి. మరోవైపు నాడు-నేడు పనుల్లో భాగంగా చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడంతో విద్యార్థులు కొంతమేర ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి మొత్తం 3,053 ఉన్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 1995, ప్రాథమికోన్నత పాఠశాలలు 469, ఉన్నత పాఠశాలలు 589 ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ పాఠశాలలు 2,655 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలు 1916, ప్రాథమికోన్నత పాఠశాలలు 332, ఉన్నత పాఠశాలలు 407 ఉన్నాయి. జిల్లాలో గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలలు 398 ఉన్నాయి. వాటిలో ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ 394, సిబిఎస్ఇ సిలబస్‌తో నడుస్తున్న ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ నాలుగు ఉన్నాయి. జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో కలిపి మొత్తం 2,90,859 చదువుతున్నారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల్లో 2,01,993 మంది, ప్రయివేట్ పాఠశాలల్లో 88,866 మంది విద్యనభ్యసిస్తున్నారు.

ప్రవేశాలు పెరిగేనా..?

ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన తర్వాత గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గడంతో పాటు డ్రాపౌట్స్ కూడా పెరిగాయి. దూరంగా ఉన్న పాఠశాలలకు చిన్నారులు నడిచి వెళ్లాల్సి రావడం, ట్రాఫిక్ సమస్యలతో అప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రయివేట్ స్కూళ్లలో చేరిపోయారు. గతానుభవాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం, ఈసారి ప్రవేశాల పెంపుపై దృష్టిసారించింది. సెలవుల్లోనూ ఉపాధ్యాయులతో అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించింది. జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులు కూడా ప్రవేశాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. తమ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థుల సాయంతో గ్రామంలో ఉన్న ఇతర విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను వివరించి వారిని ఒప్పించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పదో తరగతిలో తమ పాఠశాల విద్యార్థులు సాధించిన ర్యాంకులు, ఉత్తీర్ణతా శాతంతో కరపత్రాలను పంచారు. ప్రవేశాల కోసం విద్యాశాఖ, ఉపాధ్యాయులు చేసిన కృషి ఎంతవరకు ఫలిస్తుందో చూడాల్సి ఉంది.

అవసరం మేరకు రాని పాఠ్య పుస్తకాలు

పాఠశాలలు సోమవారం పున:ప్రారంభమవుతున్నా పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు జిల్లాకు చేరలేదు. జిల్లాకు 21,29,690 పుస్తకాలు అవసరం కాగా, ఇప్పటివరకు 19,64,690 పుస్తకాలు వచ్చాయి. ఇంకా 1.65 లక్షల పుస్తకాలు రావాల్సి ఉంది. ఆరు, ఏడో తరగతి కొత్త టైటిల్స్‌తో పాటు తొమ్మిది, పదో తరగతి నాన్ డిటైల్స్ రాలేదు. నోటు పుస్తకాల వరకు దాదాపు రావాల్సిన మేర వచ్చాయి. జిల్లాకు 11,65,038 పుస్తకాలు అవసరం కాగా ఇప్పటివరకు 11,64,960 పుస్తకాలు వచ్చాయి.

పూర్తిస్థాయిలో చేరని జగనన్న కిట్లు

పాఠశాలల పున:ప్రారంభం రోజునే జగనన్న విద్యా కానుక కిట్లను అందజేయాలని ప్రభుత్వం భావించినా, జిల్లాకు అవి పూర్తి స్థాయిలో చేరలేదు. జిల్లాకు 1,91,394 బ్యాగులు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు 88,396 వచ్చాయి. జిల్లాకు ఇప్పటివరకు ఒక్క బెల్టు కూడా రాలేదు జిల్లాకు బెల్టులు 1,34,629 కావాల్సి ఉంది. జిల్లాకు 19,09,988 షూస్ అవసరం కాగా, 1,67,007 వచ్చాయి. విద్యార్థులకు 1,91,394 జతల యూనిఫాం దుస్తులు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపగా 1,89,095 జతల బట్టలు వచ్చాయి. ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అందించేందుకు అవసరమైన 35,320 డిక్షనరీలూ వచ్చాయి. జిల్లాకు వచ్చిన కిట్ల మేరకు సోమవారం జిల్లావ్యాప్తంగా వీటిని పంపిణీ చేయనున్నారు.

అమిత్ షా గో బ్యాక్

విశాఖలో కేంద్ర హోం మంత్రి పర్యటనను నిరసిస్తూ వామపక్షాల నిరసన

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, పలాస, టెక్కలి రూరల్

రాష్ట్రానికి ద్రోహం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో హోంమంత్రిగా ఉన్న అమిత్ షా విశాఖ పర్యటనను నిరసిస్తూ వామపక్షాలు ఆదివారం ఆందోళన చేపట్టాయి. శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద, టెక్కలి మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనలో భాగంగా రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన అమిత్ షా గో బ్యాక్, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్ ఇవ్వాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, బలగ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సభలో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీనిచ్చిన మోడీ ప్రభుత్వం, దాన్ని అమలు చేయకుండా ప్రజలను వంచించిందన్నారు.

ఆ పార్టీలు ఎందుకు వ్యతిరేకించడం లేదు

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత గత పార్లమెంటులో, ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తుంగలో తొక్కిందని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని వైసిపి, టిడిపి, జనసేన ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, విభజన చట్టంలోని హామీలను విస్మరించిందన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధుల ప్రస్తావనే లేదని విమర్శించారు. పోలవరం నిర్మాణానికి కేంద్రం నిధులు కూడా ఇవ్వడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టులో రెండు లక్షలకు పైగా ఉన్న నిర్వాసితుల పునరావాసంపై పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం, మరోవైపు ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నా, బిజెపి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టి మొండిగా ముందుకు వెళ్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ జనం మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన వారిపై దాడులు, అక్రమ కేసులు పెడుతోందని చెప్పారు.

తొమ్మిదేళ్ల ఉత్సవాలు సిగ్గుచేటు

రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరిచి, రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందన్నారు. నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని విమర్శించారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లకు ప్రజా సంపదను దోచిపెడుతోందన్నారు. రాష్ట్రానికి, దేశ ప్రజలకు ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల ఉత్సవాలను నిర్వహించుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ భవిరి కృష్ణమూర్తి, కె.మోహనరావు, సి.సింహాచలం, నాయకులు ఎన్.షణ్ముఖరావు, హెచ్.ఈశ్వరరావు, కొల్లి ఎల్లయ్య, ఎన్.గణపతి, పి.ప్రసాదరావు, ఎం.సత్యం, కె.అప్పారావు, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, శంకరరావు, భాస్కరరావు, ఎ.షణ్ముఖరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వంకల మాధవరావు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మద్దిల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో నిర్మానుష్యంగా మారిన రహదారి

'సన్' డే

- మండుతున్న ఎండలు
- 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు
- 'ఉక్క'రిబిక్కిరవుతున్న ప్రజలు

ప్రజాశక్తి - ఆమదాలవలస

పేదల ఊటీగా పిలిచే సిక్కోలు అధిక వేడితో ఆదివారం అగ్ని గుండాన్ని తలపించింది. భానుడు నిప్పులు చెరుగుతుండడంతో ఎండ తీవ్రత, వడగాడ్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉదయం ఏడు గంటల నుంచే ఎండ తీవ్రత మొదలైంది. పది గంటల నుంచి వడగాలులు వీచాయి. అక్కడ్నుంచీ ఎండ తీవ్రత పెరుగుతూ వచ్చింది. మధ్యాహ్నం రెండు, మూడు గంటల మధ్య ఉష్ణోగ్రతలు గరిష్టస్థాయిలో నమోదయ్యాయి. ఆ తర్వాత ఎండ తీవ్రత తగ్గినా వేడిగాలులు రాత్రి ఏడు గంటల వరకూ కొనసాగాయి. పది రోజులుగా ఎండ తీవ్రతతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికే ప్రజలు భయపడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వస్తున్న వారు ఉదయం పది గంటల్లోనే పనులు ముగించుకుని ఇంటిబాట పడుతున్నారు. దీంతో మిట్ట మధ్యాహ్నం జనంతో రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు, రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. జన సంచారం లేక బోసిపోతున్నాయి. జూన్ ప్రారంభమై 11 రోజులు గడిచినా ఎండల తీవ్రత మాత్రం తగ్గకపోవడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. రోజూ 40 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం నరసన్నపేట, టెక్కలి, రణస్థలంలో 43 డిగ్రీలు, శ్రీకాకుళం, ఆమదాలవలస, పాతపట్నం, కొత్తూరు, పలాసలో 42 డిగ్రీలు, ఇచ్ఛాపురంలో 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాత్రివేళల్లోనూ వేడి తగ్గడం లేదు. దీనికితోడు ఉక్కపోత, వేడి గాలులు, కరెంటు కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రధానంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం వాతావరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.మౌనిక సూచించారు. జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల వరకు నమోదవుతున్నాయని తెలిపారు. భూ ఉపరితలం నుంచి వేడి గాలులు వీస్తున్న కారణంగా గరిష్ట ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందన్నారు. సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఏడు నుంచి ఎనిమిది డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. సాయంత్రం ఆరు, ఏడు గంటల సమయంలోనూ 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. వేడితో కూడిన తేమ వాతావరణం ఎక్కువగా ఉండడం వల్ల అసౌకర్యమైన వాతావరణాన్ని ప్రజలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా గర్భిణులు, పిల్లలు, వృద్ధులు, రోగులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా ద్రవరూప ఆహారం తీసుకోవాలని తెలిపారు. పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లను నీడ, నీరు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఉంచి, వాతావరణం చల్లబడిన తర్వాత మేతకు తీసుకెళ్లాలని సూచించారు. నైరుతి రుతుపవనాలు ఆదివారం రాష్ట్రంలోకి ప్రవేశించాయని తెలిపారు. దీని ప్రభావంతో రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయన్నారు. రాష్ట్రంలో మరిన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించేందుకు అనువైన పరిస్థితులు ఉన్నందున వర్షాలు కురిసే అవకాశముందని చెప్పారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

'భారత్ బచావో' జాతీయ ఉపాధ్యక్షులు ఎం.గోపీనాథ్

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

మాట్లాడుతున్న భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు గోపీనాథ్

రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఫాసిజాన్ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు మహోద్యమం సాగాలని భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు ఎం.గోపీనాథ్ పిలుపునిచ్చారు. దేశంలో లౌకికవాదాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా ముందుకు రావాలన్నారు. మండల కేంద్రంలోని ఆదిత్య కళ్యాణ మండపంలో భారత్ బచావో జిల్లా సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూఢత్వాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. మతం పేరుతో ప్రజల దృష్టి మళ్లించి కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతోందని విమర్శించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పాలనలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో అధికార వైసిపి గానీ, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు అన్యాయంపై ప్రశ్నించకపోగా, బిజెపి పల్లకీ మోస్తున్నాయని విమర్శించారు. భారత్ బచావో రాష్ట్ర కార్యదర్శి దుడ్డు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలంతా ఏకమై భారత్ బచావో ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఎ.షణ్ముఖరావు, వంకల మాధవరావు, గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం కార్యదర్శి వి.జి.కె మూర్తి తదితరులు సంఘీభావం తెలిపారు. అనంతరం భారత్ బచావో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కె.వి జగన్నాథరావు, కార్యదర్శిగా ఎస్.సి జగన్నాథరావు ఎన్నికయ్యారు. భారత్ బచావో జిల్లా కన్వీనర్ పేడాడ పరమేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో పలు ప్రజా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ క్యాంపస్ స్పోర్ట్స్ టోర్నీ

సత్తా చాటిన శ్రీకాకుళం, ఆర్‌కె వ్యాలీ జట్లు

ట్రోఫీని అందజేస్తున్న ఆర్‌జికెయుటి ఛాన్సలర్ కె.సి రెడ్డి

ఎచ్చెర్ల : మండలంలోని ఎస్ఎం పురంలో గల శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో మూడు రోజుల పాటు నిర్వహించిన మెగా ఇంటర్ యూనివర్సిటీ క్యాంపస్ టోర్నమెంట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. స్పోర్ట్స్ బోర్డు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో వాలీబాల్, కబడ్డీలో శ్రీకాకుళం, క్రికెట్‌లో ఆర్‌కె వ్యాలీ కడప జట్లు సత్తా చాటి విజేతలుగా నిలిచాయి. ఈ పోటీల్లో రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలోని ఆర్.కె.వ్యాలీ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ప్రాంగణాల జట్లు పాల్గొన్నాయి. విజేతలకు ఆర్‌జికెయుటి ఛాన్సలర్ కె.సి రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. చదవుతో పాటు క్రీడలూ అవసరమన్నారు. క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని చెప్పారు. గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు, ఒఎస్‌డి సుధాకర్‌బాబు, ఎఒ ముని రామకృష్ణ, డీన్ కె.మోహనకృష్ణ చౌదరి, ఆర్‌జియుకెటి యూనివర్సిటీ స్పోర్ట్స్ సెక్రటరీ షంసద్ బేగం, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, స్పోర్ట్స్ విభాగాధిపతి వీరబాబు, దిలీప్ కుమార్, కృష్ణంరాజు, పిఆర్ఒ మామిడి షణ్ముఖ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

రైతుల సమస్యలపై ర్యాలీ

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ రైతుకులం సంఘం ఆధ్వర్యాన ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ఎల్లమ్మ గుడి నుంచి బెల్లుపడ మీదుగా అమ్మవారి ఆలయం వీధిలోని రోటరీ కమ్యూనిటీ భవనం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం రోటరీ కమ్యూనిటీ భవనంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి, రైతుల సమస్యలపై చర్చించారు. రైతు కులం సంఘం కన్వీనర్ జన్నేల ప్రసాదరావు మాట్లాడుతూ ఇచ్ఛాపురంలో బాహుదా నది చానళ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. ఆక్వా రైతులకు వసతి సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. మత్స్యకారుల కోసం జెట్టీలు, ఎండు చేపలను అరబెట్టుకోవడానికి సిమెంట్ ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొబ్బరి, జీడి, మామిడి రైతులకు ధరల స్థిరీకరణ, గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. సీతాసాగరం, గోవిందసాగరం, బెల్లుపడ, పాలేరు తదితర ప్రాంతాల్లో నీటి పరివాహక ప్రాంతంలో రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన అవసరముందన్నారు. తొలుత సంఘంలో కొత్తగా ఎన్నికైన నాయకులను సత్కరించారు. కార్యక్రమంలో ఎ.చిరంజీవులు రెడ్డి, కూర్మయ్య రెడ్డి, డి.పాపారావు, బడే దొరబాబు రెడ్డి, కామేష్ రెడ్డి, కాళ్ల ధర్మారావు, సురేష్, పొందల కృష్ణారావు, తిలక్, చాట్ల లోహిదాసు రెడ్డి, నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య పంటలపై దృష్టిసారించాలి

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్ : వరి సాగుపైనే కాకుండా వాణిజ్య పంటల సాగుపై దృష్టిసారించాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు రైతులకు సూచించారు. మండలంలోని శాస్త్రులపేట, సానివాడ మీదుగా జాతీయ రహదారి నుంచి సిఎస్‌పి రోడ్డు వరకు రూ.2.69 కోట్లతో నిర్మించిన 5.10 కిలోమీటర్ల తారు రోడ్డును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమంతో పాటే అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఉపాధి హామీ ద్వారా చెరువుల అభివృద్ధి పనులు చేపట్టడంతో రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా ఉందని చెప్పారు. రూ.200 కోట్లతో చేపడుతున్న వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే ఈ ప్రాంతంలో మూడు పంటలు పండించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. పండించిన పంటలకు ధర పడిపోకుండా ప్రభుత్వం సరైన స్థాయిలో గిట్టుబాటు ధర ఇచ్చి రైతులకు ప్రయోజనం చేకూరుస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపిలు అంబటి నిర్మల, గొండు రఘురాం, జెడ్‌పిటిసి రుప్ప దివ్య, ఎఎంసి ఛైర్మన్ మూకళ్ల తాతబాబు, అంబటి శ్రీనివాసరావు, సర్పంచ్ రుప్ప లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు అప్పలసూరి, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ గొండు కృష్ణ, బి.నర్సింగరావు, ఎ.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

epaper.prajasakti.com

చదువుతోనే సామాజిక గౌరవం

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

సివిల్స్‌లో విజయం సాధించడమంటే సమాజంలో ఒక ఉన్నతమైన గౌరవాన్ని తీసుకొస్తుందని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సివిల్స్ విజేత చల్లా కళ్యాణికి ఒప్పంగిలో ఆదివారం నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఒక వ్యక్తి సమాజంలో సామాజిక గౌరవాన్ని ఎలా పొందవచ్చనేందుకు కళ్యాణి సాధించిన విజయం తార్కాణమన్నారు. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకుని సామాజిక గౌరవం పొందడం సాధ్యమవుతుందని చెప్పారు. వెనుకబడిన జిల్లాలో విద్యకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్లే సామాజిక మార్పును పొందలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. విద్య కోసం చేసిన ఖర్చు వృథాగా పోదని, కళ్యాణి సాధించిన విజయంతో ఇది రుజువైందన్నారు. గ్రామీణ నేపథ్యంలో, సాధారణ కుటుంబంలో పుట్టి ఉన్నత స్థితి సాధించడంలో కుటుంబంతో పాటు ఆ అమ్మాయి కృషి, విద్యపై ఉన్న మక్కువే కారణమన్నారు. ఆమె ఉన్నత స్థాయికి చేరుకోవడానికి తల్లిదండ్రుల సహకారం, త్యాగం ఎంతో ఉందన్నారు. మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ కళ్యాణి విజయం యువతకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, కళ్యాణి తల్లిదండ్రులు అసిరినాయుడు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ మాస్టారును పరామర్శిస్తున్న శ్రీనివాసరావు

ఎలా ఉన్నారు మాస్టారూ...

కొల్లి సత్యనారాయణను పరామర్శించిన వి.ఎస్.ఆర్

గాజువాక : శ్రీకాకుళం జిల్లాలో చాలా కాలం సిపిఎం పోరాటాల్లో పాల్గొని ప్రస్తుతం గాజువాక పరిధి తోకాడ సమైక్య అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న కొల్లి సత్యనారాయణ మాస్టారును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆదివారం పరామర్శించారు. 'ఎలా ఉన్నారు మాస్టారూ' అని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సమైక్య అపార్టుమెంట్ నాయకులు బి.తౌడన్న, చిన్నంనాయుడు, స్వప్న, మణి తదితరులున్నారు.

జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఆమదాలవలస

అధికారులతో సమీక్షిస్తున్న స్పీకర్ సీతారాం

జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశించారు. స్పీకర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో ఆదివారం సమీక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు కల్పనే లక్ష్యంగా జల్ జీవన్ మిషన్ అమలుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నిర్దేశిత సమయానికి పనులు పూర్తి కావాల్సిందేనని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని, ప్రారంభించిన పనులను ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పాలన్నారు. నాగావళి నది నుంచి నీటిని లిఫ్ట్ చేసి శుద్ధి చేసిన జలాన్ని ప్రతి ఇంటికి అందిస్తామన్నారు. సమీక్షలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, DESETTI NEELAVENI is Legally Wedded Spouse of Army No.4577 860P, Rank: NK, Name: CHINNARAO DESETTI in Army, Resident of Door No.4-47, Indira Colony, Brahmanatarla Village & Post, Palasa Mandal, Srikakulam District, Andhra Pradesh State, PIN 532220. I have changed my name from NEELAVENI to DESETTI NEELAVENI in my all documents Affidavit dated 10.06.2023 before advocate and Notary Public, Kasibugga, (A P).

మహారాజశ్రీ విశాఖపట్నం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.O.P.735/2021
బిట్వీన్ :
శ్రీమతి కేసన అనంత లక్ష్మి & 2 అదర్స్ ...పిటిషనర్లు
అండ్
శ్రీ పలికల దామోదర్ రెడ్డి & 3 అదర్స్ ...రెస్పాండెంట్లు
MOP నోటీసు
To
రెస్పాండెంటు నెం.4
శ్రీమతి పలికల పుణ్యవతి
W/o లేటు పలికల దామోదర్ రెడ్డి,
నివాసం : జాడపూడి గ్రామం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా
పైనెంబరు పిటిషన్ నందు పిటిషనర్స్ మీపై నష్టపరిహారం నిమిత్తం పై కోర్టులో వేసియున్నారు, కావున పై పిటిషన్‌లో మీ హాజరు కొరకు తేది.05.07.2023కి వాయిదా అయివున్నది. కావున తేది.05-07-2023న ఉదయం గం॥10:30 ని॥లకు స్వయంగా గాని వకీలు ద్వారగాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను మనవి జేసుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీకోర్టు వారు మీ వరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
(By Order of the Hon'ble Court)
K. SASIBHUSHANA RAO,
Advocate, Visakhapatnam
Cell: 9396219743.

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

నిబద్ధత గల కార్యకర్తలే బలం

పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

నిబద్ధతగల కార్యకర్తలే పార్టీకి బలమని మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని పాతటెక్కలిలో వైసిపి నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎంపిటిసి బాలక శ్రీనివాసరావు తన సొంత నిధులు వెచ్చించి పార్టీ కార్యాలయం నిర్మాణం చేపట్టడం ఆయనకు పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలోనూ వైసిపి కార్యాలయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా పాటుపడాలని కోరారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అనంతరం శ్రీనివాసరావు కుమారుడు పవన్ కుమార్ జన్మదిన వేడుకలు మంత్రి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు గురయ్యానాయుడు, సర్పంచ్‌లు సుశీల, వై.ఎస్.ఉషారాణి, అట్టాడ గోపి, దాలయ్య, జోగారావు, వైఎస్ సర్పంచ్ ఉషారాణి వైఎస్‌ఆర్‌సిపి నాయకులు దాలయ్య జోగారావు, హేమారావు, అంబటి శ్రీను పాల్గొన్నారు.

నేడు కింతలిలో స్పీకర్ పర్యటన

పొందూరు: మండలంలోని కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్పీకర్ తమ్మినేని సీతారాం పర్యటిస్తున్నారని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

మాట్లాడుతున్న మోహనరావు

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలో ట్రాఫిక్‌ను సక్రమంగా క్రమబద్ధీకరించి పౌరుల, ప్రయాణికుల జీవన హక్కులను పరిరక్షించాలని సిటిజన్ ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.జె.మోహనరావు, బొడ్డేపల్లి మోహనరావులు సిఐ పి.పైడయ్యకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని సిటిజన్ ఫోరం కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. పోలీస్‌శాఖ, మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో సమగ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల పట్టణ నడిబొడ్డున బస్సు ఢీకొని మృతి చెందిన అమన శాంతారావు అనే వ్యాపారి విషయాన్ని గుర్తు చేశారు. పట్టణంలో మెయిన్ రోడ్డును తోపుడు బళ్ల వ్యాపారులు ఆక్రమించి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మాంసం అమ్మకాలూ నడిరోడ్డు పైనే నిర్వహిస్తున్నారని అన్నారు. దీనివల్ల పర్యావరణానికి, పారిశుధ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు, మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు.

సమ్మర్ క్యాంపుతో విజ్ఞానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

వేసవి విజ్ఞాన శిబిరాలు (సమ్మర్ క్యాంపు) విజ్ఞానాన్ని పెంచుకునేందుకు దోహదపడతాయని గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ అన్నారు. నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మర్ క్యాంపుతో పిల్లలు కొత్త స్నేహితులను సంపాదించుకుంటారని చెప్పారు. పాటలు, పెయింటింగ్, డ్యాన్స్, డ్రాయింగ్ తదితర వాటిని కలిసి చేస్తారని తెలిపారు. విజ్ఞానంతో పాటు కొత్త స్నేహాలకు ఈ శిబిరాలు ఉపయోగపడ్డాయన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలకు అనేక అంశాలు నేర్పించిన ఉపాధ్యాయులు ఎస్.సాయికృష్ణ, టి.ఎర్రమ్మ, ఎస్.ఈశ్వరరావు, రెడ్డి లలిత, ఎల్.కృష్ణారావుకు అభినందనలు తెలిపారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఎన్.అనూప్ కుమార్ పిల్లలకు పుస్తకాలను బహుకరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.వి.జి.ఎస్ శంకరరావు, వైసిపి నాయకులు సువ్వారి సత్యనారాయణ, లైబ్రేరియన్ ఎస్.వి.రమణ మూర్తి, కె.చిరంజీవి, పి.ఈశ్వరరావు, పి.భానుమతి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నౌపడ: సంతబొమ్మాళి మండలం నౌపడ శాఖాగ్రంథాలయంలో 35 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. దీనిలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని పోటీ తత్వంతో చదివిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే పోటీతత్వం ద్వారా ఉన్నత స్థానాలకు చేరేందుకు ప్రోత్సాహం కలుగుతుందని చెప్పారు. గ్రంథాలయాధికారిని రూపావతి మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరంలో తమకు సహకరించిన పాఠకులకు, స్థానిక పెద్దలకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.జయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లావేరు : ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మురపాక గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు. ప్రతి ఆదివారం నిర్వహించనున్న చదవడం మాకిష్టం కార్యక్రమానికి విద్యార్థులు పాల్గొవాలని కోరారు. కొంతమంది విద్యార్థులు ఇంటికి పుస్తకాలు తీసుకుని వెళ్లేందుకు ధరావత్తు చెల్లించారు. గ్రంథాలయాధికారి టి.రాంబాబు, గ్రంథాలయ సహాయకులు పి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

కొత్తూరు : స్థానిక గ్రంథాలయంలో ఇటీవల నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ పడల కృష్ణవేణి బహుమతులను అందజేశారు. ముందుగా విద్యార్థులు జాతీయ నాయకులైన గాంధీ, అంబేద్కర్ తెలుగు తల్లి, దుర్గాదేవి వేషధారణలు వేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి టి.ఇందిర, లక్ష్మి పాల్గొన్నారు

టెక్కలి: వేసవి సెలవుల్లో శాఖాగ్రంథాలయం ఆధ్వర్యాన నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పరిజ్ఞానం నేర్చుకోవాలని వైసిపి మహిళా విభాగం అధ్యక్షులు చింతాడ మంజు అన్నారు. శాఖాగ్రంథాలయం వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. 35 రోజు పాల్గొన్న ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎస్.ఉదయ్‌కిరణ్, భాస్కరరావు, మోహన్ పాల్గొన్నారు.

రణస్థలం : గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని ఎస్ఐ ఎంఇఒ ఎ.త్రినాథరావు, జి.రాజేష్ అన్నారు. స్థానిక శాఖాగ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులంతా మెలగాలన్నారు. రోజూ చదవడం వల్ల మంచి విజ్ఞానవంతులు అవుతామని అన్నారు. అనంతరం ఖోఖో, చిత్రలేఖనం, డాన్స్, స్పీకింగ్ ఎనాలిసిస్, స్టోరీ టెల్లింగ్, కబడ్డీ, రన్నింగ్, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, సాంగ్స్, స్టోరీ రైటింగ్, ఇంగ్లీష్ స్పెల్లింగ్స్, తెలుగు పద్యాలు, ఆటలు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న సువర్ణ

రణస్థలం : విద్యార్థులతో ఎంఇఒ త్రినాథరావు, ఎస్ఐ రాజేష్

పలాస : కాశీబుగ్గ శాఖాగ్రంథాలయంలో ఇటీవల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంఇఒ సిహెచ్.శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు. విద్యతో పాటు క్రీడలు అవసరమన్నారు. కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు జి.నాగేశ్వరరావు,గ్రంథాలయాధికారి రాంబాబు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంఇఒ ఎస్.దేవేందరరావు బహుమతులను అందజేశారు. విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అనురాధ పాల్గొన్నారు.

నౌపడ : బహుమతులతో విద్యార్థులు

టెక్కలి : మాట్లాడుతున్న మంజు

కొత్తూరు : బహుమతులను అందజేస్తున్న సర్పంచ్ కృష్ణవేణి

మెళియాపుట్టి : బహుమతులను అందజేస్తున్న ఎంఇఒ దేవేందరరావు

రక్తదానం మరొకరికి ప్రాణదానం

ప్రజాశక్తి- రణస్థలం

రణస్థలం గ్రామ సచివాలయం ఆవరణలో యు ట్యూబ్ స్టార్ రమణ రాక్ (మహంతి రమణ) జన్మదినం సందర్భంగా స్థానిక సేవా ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు 37 మంది యువకులు పాల్గొన్న రక్తదానం చేశారు. ముందుగా ఈ శిబిరాన్ని ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రమణ పిలుపును అందుకుని మండు వేసవిని సైతం లెక్కచేయకుండా ఇంతమంది రక్తదానం చేయడం గర్వకారణమన్నారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమని అన్నారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని విశాఖకు చెందిన మదర్ బ్లడ్ బ్యాంకుకు అందచేశారు. కార్యక్రమలో జెడ్‌పిటిసి టి.సీతారాం, జె.ఆర్.పురం ఎస్ఐ రాజేష్, ఇదదాసుల తిరుపతిరాజు, పసుపురెడ్డి సురేష్, మహంతి భాస్కర్, పసుపురెడ్డి సంతోష్, చోడిశెట్టి కనకరాజు, కూనిబిల్లి సత్యారావు, ఖండాపు మణికంఠ, రక్తదాన చైతన్య కర్తలు వినోద్‌బాలు, కింతలి కిరణ్‌కుమార్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

శంకుస్థాపన చేస్తున్న నాయకులు

గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- పలాస

వైసిపి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ అన్నారు. మండలంలోని పెద్దనారాయణపురంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంజూరైన రూ.20 లక్షలు నిధుల్లో భాగంగా రూ.2.50 లక్షల వ్యయంతో గ్రామం తారు రోడ్డు నుంచి ఉమా చరణ్ పండా ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంచాయతీకీ రూ.20 లక్షలు నిధులు మంజూరయ్యాయని, త్వరలో అన్నీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ట షణ్ముఖరావు, ఎంపిటిసి మాజీ సభ్యులు దంతం వైకుంఠరావు, కోనారి మాధవరావు, పిట్ట నరేష్, ఆనెం రామారావు, గరికి ధర్మారావు పాల్గొన్నారు.

14న జ్ఞానభారతిలో జాబ్‌మేళా

ఇచ్ఛాపురం : ఈ నెల 14న స్థానిక జ్ఞాన భారతి విద్యా సంస్థలో సీడ్ ఎపి ఆధ్వర్యాన జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని సీడ్ ఎపి చైర్మన్ సాడీ శ్యామ్‌ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. సీడప్ ఆధ్వర్యాన జాబ్‌మేళాలో 16 కంపెనీల యజమానులు పాల్గొంటారని అన్నారు. 1300 ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. నిరుద్యోగ యువత, వికలాంగులు పాల్గొవాలని కోరారు.

శ్రీకాంత్‌కు ధర్మాన అభినందనలు

ఇచ్ఛాపురం : ఇటీవల ఒడిశాలో నిర్వహించిన యువైఎస్ఎఫ్ నేషనల్ యోగా ఛాంపియన్ షిప్-23 పోటీల్లో ఇచ్ఛాపురానికి చెందిన శ్రీకాంత్ మహంతి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆయనను ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం అభినందించారు. రానున్న కాలంలో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో శ్రీకాంత్ పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ధర్మాన ఆకాంక్షించారు. ఇప్పటికే శ్రీకాంత్ అనేక రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించిన యోగా ఛాంపియన్ ట్రోఫీల్లో బంగారు పతకాలు సాధించారు.

మంత్రి ధర్మానకు మెడల్స్‌ను చూపిస్తున్న శ్రీకాంత్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

లావేరు : బారసాల వేడుకల్లో అప్పటి వరకు తన బంధువులతో సరదాగా గడిపి ఇంటికి వెళ్తున్నానని అందరికీ చెప్పి వెళ్లిన కొద్ది నిమిషాల్లోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు షాక్ గురయ్యారు. మండలంలోని బుడుమూరు సమీపంలోని ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆలి లక్ష్మణరావు (40) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా రాజాం మండలం గురవాంకు చెందిన లక్ష్మణరావు, మరో వ్యక్తి ఎల్.త్రినాథ్ లావేరు మండలం తామాడ పంచాయతీ రాయిలింగారిపేటలో బంధువుల ఇంట్లో నిర్వహించిన బారసాల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన తరువాత వెళ్లి వస్తానని అందరికీ చెప్పి బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరారు. బుడుమూరు కూడలి వద్ద లారీ ద్విచక్ర వాహనాన్ని పక్క నుంచి ఢీకొని ఆయనపై నుంచి వెళ్లిపోవడంతో ప్రమాద స్థలంలోనే మృత్యువాత పడ్డాడు. ఎల్.త్రినాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానికులు 108లో జిల్లా సర్వజనాసత్రికి తరలించారు. అనుకోని ప్రమాదంలో లక్ష్మణరావు మృతి చెందడంతో కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయామని భార్య కిరణి, తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించన వ్యక్తి ప్రమాదంలో మృతి చెందడంతో కుటంబ రోడ్డున పడింది. మృతుడికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ భుజంగరావు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీంచారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా సర్వజానస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ఐ కోటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ధ్వంసమైన కారు

టైరు పేలి కారు బోల్తా

ఏడుగురికి గాయాలు

లావేరు: మండలంలోని బొంతుపేట సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం కారు టైర్ పేలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వెళ్తున్న కారు బొంతుపేట కూడలిలో ఒక్కసారిగా టైర్ పేలడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు 108లో జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు.

'నాడు-నేడు' పనులపై డిఇఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని వెదుళ్లవలస జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చేపడుతున్న నాడు-నేడు పనుల్లో నాణ్యత కొరవడిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుడుమూరు ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యకు రిజిస్టర్ పోస్టులో ఆదివారం ఫిర్యాదు చేశారు. పాఠశాల అదనపు తరగతుల గదుల నిర్మాణానికి సుమారు రూ.25 లక్షలు మంజూరయ్యాయని అన్నారు. ఇప్పటివరకు రూ.17 లక్షలు విద్యా కమిటీ పేరున సర్పంచ్ ఖాతాకు విడుదలయ్యాయని తెలిపారు. ఈ పనుల్లో నాణ్యత పాటించడం లేదని, పునాదుల్లో ఇసుకతో ఫిల్లింగ్ చేయాల్సి ఉండగా, కషరా ఫిల్లింగ్ వేసి నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. అలాగే హెచ్‌బి స్టోన్‌కు బదులుగా ఫ్లయాస్ ఇటుకలతో నిర్మాణాలను చేపడుతున్నారని అన్నారు. ఈ పనులను సర్పంచ్ సిహెచ్.సుదర్శనరావు చేస్తున్నాడని, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, సర్పంచ్ అవగాహనతో రూ.60 వేలు ఇటీవల విత్ డ్రా చేశారని అన్నారు. సిమెంట్, ఇటుకలతో వంటగది, మరుగుదొడ్లు, అదనపు గదులు నిర్మాణాలను పిఎంసి సూచనలు పాటించకుండా చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటించకపోవడంతో భవనం కూలిపోయే ప్రమాదం ఉన్నదని, పిఎంసి కమిటీ తరపున పనిని వెంటనే నిలుపుదల చేయాలని కోరారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు

రాకేష్‌రెడ్డితో సింహాద్రినాయుడు

రణస్థలం రూరల్: టెక్కలిలో ఆదివారం భారత్ బచావో మహాసభ అన్ని రాజకీయ పార్టీలతో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ మహాసభకు రాష్ట్ర పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి పి.రాకేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి, బిసి సెల్ రాష్ట్ర కన్వీనర్ కొత్తకోట్ల సింహాద్రినాయుడు జిల్లా ముఖద్వారమైన రణస్థలంలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలను ఆయనకు తెలియజేశారు. కార్యక్రమంలో విజయనగరం డిసిసి అధ్యక్షుడు సరగడ రమేష్ కుమార్, పిసిసి డెలిగేట్ కొత్తకోట్ల లక్ష్మి, ఆబోతులు జగదీష్‌నాయుడు, వై.సూర్యనారాయణ, మీసాల రమణ, గణేష్ పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని ఈదులవలస ఎపి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశానికి ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. ఈ పరీక్షకు 336 మంది విద్యార్థులు హజరు కావాల్సి ఉండగా, 303 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు.

పొందూరు : మండలంలోని వావిలపల్లిపేట వద్ద ఉన్న ఎపి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షకు 14 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ హెచ్.ప్రభాకర్ తెలిపారు. మొత్తం 189 మంది విద్యార్థులకు గాను, 175 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్షలను డిఇ పాపారావు పర్యవేక్షించారు.

ఆత్మీయంగా... ఆనందంగా

కవిటి: 1975-76లో కలిసి చదువుకున్న వారంతా కవిటి మండల కేంద్రంలోని లోళ్ల నారాయణమూర్తి కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులతో సహా ఆత్మీయ సమావేశమయ్యారు. 47 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ముగ్గురు గురువులను సన్మానించుకున్నారు. తమ చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకున్నారు. చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలందించిన తోటి మిత్రులను సన్మానించుకున్నారు. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకున్న ఈ సమయాన్ని ఆనందమయం చేసుకున్నారు.

నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న పోలినాయుడు

ముగిసిన ఎన్‌సిసి స్పెషల్ క్యాంపు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యాన ఈనెల 3 నుంచి నిర్వహించిన ఎన్‌సిసి స్పెషల్ క్యాంప్ ఆదివారంతో ముగిసిందని కళాశాల డైరెక్టర్ వి.నాగేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం విశాఖపట్నం జిల్లాల నుంచి ఐదు బెటాలియన్ల నుంచి 731 మంది ఎన్‌సిసి విద్యార్థులు వార్షిక ప్రత్యేక క్యాంప్ పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా క్లోజింగ్ అడ్రస్ ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు నిర్వహించినట్లు తెలిపారు కళాశాలలో 735 ఎన సిసి క్యాడేట్స్, 30 మంది ఎన్సిఒస్ జేసివోస్, ఎన్‌సిసి అధికారులతో ఈ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించినట్లుగా చెప్పారు. ఇంటర్ డైరెక్టరేట్ సర్వీస్ షూటింగ్ పోటీలకు మూడు జిల్లాల్లోని ఐదు బెటాలియన్ల నుంచి ఎన్‌సిసి విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణ క్యాంపుకు కావాల్సిన అన్ని వసతి ఏర్పాట్లను కళాశాల యాజమాన్యం కల్పించినట్లు క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ కెప్టెన్ డాక్టర్ వై.పోలినాయడు తెలిపారు. క్యాంపులో నిర్వహించిన వివిధ క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన వారికి ఎన్‌సిసి మెడల్స్, ధ్రువపత్రాలు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సెక్రటరీ ఎల్.ఎల్.నాయుడు, డీన్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన అవసరం

టెక్కలి : సమాజంలో మనిషి కంటికి కనిపించకుండా విస్తరిస్తున్న కేన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని విశాఖపట్టణానికి చెందిన మహత్మా గాంధీ కేన్సర్ ఆస్పత్రి వైద్యులు వూన మురళీకృష్ణ అన్నారు. స్థానిక ఆర్‌ఎంపి వైద్యుల విజ్ఞాన సదస్సు స్థానిక ప్రయివేట్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురుషుల్లో పాన్, గుట్కా, మసాలా వంటి వస్తువులు వినియోగం వల్ల కేన్సర్‌కు కారణమన్నారు. మహిళల్లో గర్భాశయ, లివర్ వంటి వాటి ద్వారా కేన్సర్ వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత వైద్యుల్లో నెలకున్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం గ్రామీణ ప్రాంత వైద్యునిగా సేవలందిస్తూ... ఢిల్లీలో డాక్టరేట్ అవార్డు పొందిన సత్తారు రాజశేఖర్‌ని దుశ్శాలువ కప్పి సన్మానించారు. సంఘం అధ్యక్షులు ఎ.వెంకటరావు, కార్యదర్శి యాదవ్‌రావు, దీనబంధు, చాప రమణ, ఏరియా మేనేజర్ దినేష్ శంకర్, సురేష్ పాల్గొన్నారు.

రాజశేఖర్‌ను సన్మానిస్తున్న మురళీకృష్ణ

ట్రోఫీని అందుకున్న మాకన్నపల్లి జట్టు

క్రికెట్ విజేత మాకన్నపల్లి

పలాస : మండలంలోని మాకనపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న క్రికెట్ మైదానంలో ప్రయోగాత్మకంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో 16 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలో మాకనపల్లి జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానం పెద్ద నీలావతి జట్టు కైవసం చేసుకుంది. ప్రథమ స్థానంలో నిలిచిన మాకన్నపల్లి జట్టుకు షీల్డ్, రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పెద్ద నీలావతి జట్టుకు షీల్డ్, రూ.5 వేలు నగదు బహుమతిని ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

నగదును అందిస్తున్న సంస్థ సభ్యులు

కిడ్నీ బాధితునికి అండ

ప్రజాశక్తి- కవిటి

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మండలంలోని జగతికి చెందిన లాక్కొజు మల్లేశ్వరరావుకు మండలానికి చెందిన అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. 'ఆసరా లేదు.. ఆదుకోండి' అంటూ ఇటీవల 'ప్రజాశక్తి'లో వచ్చిన కథనానికి స్పందించిన సంస్థ సభ్యులు ఆదివారం మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.2,100 అందజేశారు. అలాగే కిడ్నీ వ్యాధితో ఇటీవల మృతి చెందిన బెజ్జిపుట్టుగకు చెందిన తేజేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో సిద్దు మజ్జి, గోపి బిసాయి, రాజేష్ మజ్జి, ప్రవీణ్ మజ్జి పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయ సందర్శన

ఇచ్ఛాపురం : మండలంలోని బొడ్డఖాళిలో ఆదివారం నిర్వహించిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయా పాల్గొన్నారు. ఈమెకు ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, సీడప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపిపి బోర పుష్ప, కంచిలి ఎంపిపి పైలా దేవదాస్‌రెడ్డి, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, చాట్ల తులసీదాస్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, ఎస్.సహదేవు, డి.కామేశ్వరరావు, డి.సూర్యనారాయణ, డి.రామారావు, బి.అప్పన్న, బి.మోహనరావు, ఎల్.వెంకటరావు, ఎల్.ఉదయ్‌భాస్కర్, కృష్ణారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.


విజయకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజాసంఘాల నాయకుల అరెస్టు

పలాస: విజయవాడ వ్యవసాయ కార్యాలయం వద్ద కౌలు రైతుల సంఘం ఆధ్వర్యాన చేపడుతున్న ముగింపు పాదయాత్రకు ప్రజా సంఘాలు, వామపక్ష నాయకులు వెళ్లకుండా ఆదివారం కాశీబుగ్గ పోలీసులు ముందుస్తు అరెస్టులు చేపట్టారు. అనకాపల్లి, నెల్లూరు ప్రాంతాల్లో ఈ నెల 7 నుంచి ప్రారంభమైన కౌలు రైతుల పాదయాత్ర సోమవారంతో ముగియనుంది. అందులో భాగంగా ముగింపు కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఐ నాయకులు చాపర వెంకటరమణ, చాపర వేణుగోపాల్, వంకల మాధవరావు, మద్దిల రామారావు వద్దకు పోలీసులు వెళ్లి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు, నోటీసులు జారీ చేయడం వల్ల కౌలు రైతుల పాదయాత్ర ముగింపు కార్యక్రమం ఆగదని అన్నారు.

ఆకట్టుకున్న కాళికా నృత్యం

కవిటి: కవిటి మండలం బి.జి.పుట్టుగ గ్రామ దేవత బాలామణి అమ్మవారి సంబరం అంబరాన్నంటింది. ఉత్సవంలో భాగంగా ప్రదర్శించిన కాళికా నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

admissions OPEN
#SUNsational
126 Campus Placements
ఇప్పుడు DEGREE మరింత కొత్తగా
ENGINEERING కంటే మెరుగ్గా
88 Students secured above 9 GPA
BSc Computers | BSc Chemistry | BCA Bachelor of Computer Applications | BBA Bachelor of Business Administration
SUN DEGREE & PG COLLEGE
Visakha A Colony : SRIKAKULAM
9440115870 9292358870 9391391181
డిగ్రీ ఫలితాలకైనా ... డిగ్రీ తరువాత ఉద్యోగాలకైనా ...

విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు

- పాఠశాల పున:ప్రారంభం నాటికి సర్వం సిద్ధం
- అందరికీ పుస్తకాలు, జగనన్న కిట్లు అందేలా చర్యలు
- 289 స్కూళ్లకు డిజిటల్ స్క్రీన్ బోర్డులు అందిస్తున్నాం

జిల్లా విద్యాశాఖాధికారి
టి.తిరుమల చైతన్య

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో విద్యా వ్యవస్థ బలోపేతానికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి టి.తిరుమల చైతన్య చెప్పారు. ఈనెల 12వ తేదీన పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్నీ సిద్ధం చేస్తున్నామన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, మంచినీరు తదితర సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించామని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల ప్రారంభం రోజునే టెక్ట్స్ పుస్తకాలు, జగనన్న విద్యా కానుకలు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పాఠశాలలు తెరిచిన రోజునే విద్యార్థులకు రాగి జావి అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో ...2లో

తమసోమా జ్యోతిర్గమయ
NEW CENTRAL SCHOOL
(E.M) (Nursery to 10th) (Recognised by Govt. of Andhra Pradesh)
PN Colony, Srikakulam, Phone : 08942 - 220060.
నూతన విద్యా విధానానికి అనుగుణంగా పటిష్టమైన ప్రణాళిక, నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం
- LED ద్వారా విద్యాబోధన.
- స్పోకెన్ ఇంగ్లీషు.
- అధునాతన విశాలమైన సొంత భవన సదుపాయం.
- అనుభవజ్ఞులైన - అర్హత గల ఉపాధ్యాయులచే విద్యా బోధన.
- విద్యార్థుల మానసిక సామర్థ్యాన్ని పెంచి నాణ్యమైన విద్యను అందించడం మా ధ్యేయం.
- ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన.
SPECIAL COACHING
NEET, IIT FOUNDATION, NAVODAYA & COMPUTER EDUCATION
ADMISSIONS OPEN
బస్సు సౌకర్యం కలదు

SAMSKAR INTERNATIONAL SCHOOL
(Recognized by Govt. of A.P. Affiliation No : 3864/A3/2019)
Behind Dr. B.R. Ambedkar Auditorium, Adjacent to K.R. Stadium, Srikakulam-532001
PRIMARY WING | CBSE From VI Onwards | PRE PRIMARY WING
Unique Features:
- A Complete English Speaking Environment
- Qualified teachers trained by professional experts
Unique Features:
- Integrated Curriculum (Cambridge and Montessori)
- Child Centric Education
Co- Curricular Activities
Extracurricular Activities
ADMISSION OPEN
Grade 3 to 5 Olympiad program, Grade 6 & 7 IIT Foundation Program
For Admissions Contact :
7013038883, 7901201199

26 సంవత్సరాల ప్రశంసనీయమైన చరిత్ర కలిగి అద్భుతమైన ఫలితాలతో అందరు మన్ననలు అందుకొన్న..
A School with Innovation Ideas
(Recognised by Govt. of A.P).
తమసోమా జ్యోతిర్గమయ
విశాఖ స్కూల్
నర్సరీ నుండి 10వ తరగతి వరకు EM
నూతన విద్యా విధానానికి అనుగుణంగా పటిష్టమైన ప్రణాళిక, నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం
విశాఖ స్కూల్ అంటే ఒక నమ్మకం
అందరికీ అందుబాటులో ఫీజులు
నిష్ణాతులైన ఉపాధ్యాయులు
శత శాతం ఫలితాలు
నగరానికి నడిబొడ్డున పాఠశాల ప్రాంగణం
సమగ్ర ప్రణాళిక
హాస్టల్ & బస్ సౌకర్యం
I.I.T. & NEET Foundation తరగతులు
Activity ఆధారిత బోధన
Digital తరగతులు
ISO 9001 2015 CERTIFIED
LEAD SCHOOL అనుసంధానం
Pick a Book Club Srilanka
BRAIN MAPPING ACADEMY Mapping Your Future
IECE Kakinada
సీట్లు పరిమితం అడ్మిషన్లకు సంప్రదించండి
శ్రీమతి కె. సుజాత BA.B.Ed కరస్పాండెంట్
బ్యాంకర్స్ కోలనీ, దీపామహల్ వెనుక, రామలక్ష్మణ జం॥ శ్రీకాకుళం ఫోన్: 9440112588
8328228959
9000726270
9440759454

విద్యా ప్రణాళికా చట్టం-2011 : పరిశీలన

ప్రపంచం ఎంతో అభివృద్ధిపథంలో సాగుతుందని చెప్పుకుంటున్నారు. శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం ప్రతిక్షణం కొత్త పుంతలు తొక్కుతోంది. మన చదువులు మాత్రం ఎంతో అశాస్త్రీయంగా, అపరిపక్వతతో, అవిద్యకు దారితీస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు. ఇలా ఆవేదన పడుతున్న అమ్మానాన్నలకు, ఉపాధ్యాయులకు, విద్యావేత్తలకు, చదువులు గురించి ఆలోచించే అనేకమందికి పెద్ద ఊరటగా జాతీయ విద్యా ప్రణాళిక చట్టం-2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాప్రణాళిక చట్టం-2011 వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నాణ్యమైన విద్యను అందించడానికి మనదేశంలో ఎన్నో విద్యాకమిషన్‌లు, పథకాలు అమలు జరిగాయి. అయినా సవాళ్లు తెర ముందుకు వస్తూనే ఉన్నాయి. భారమైన చదువులు, యాంత్రికమైన బోధనాభ్యాస ప్రక్రియలు, జవాబుదారీతనం లోపించడం, సమాచారమే బరువునిపించే బరువైన పుస్తకాలు, పరీక్షల ఒత్తిళ్లు, మార్కులు, గ్రేడులకే పరిమితం అవుతున్న మూల్యాంకన విధానాలు, విలువలు లేని విద్య రోజురోజుకు వ్యాపార ధోరణి పెరగడం, పెద్ద సవాళ్లుగా నిలిచాయి.

ఈ పరిస్థితులను అధిగమించడానికి భారత ప్రభుత్వం జాతీయస్థాయిలో జాతీయ విద్యా ప్రణాళిక చట్టం-2005ను 'భారం లేని విద్య' అనే నివేదిక ఆధారంగా రూపొందించింది. పిల్లల చదువులు బట్టీ విధానాలకు పరిమితం కాకుండా, అర్థవంతంగా మారాలని, నేర్చుకున్న జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించుకోవాలని, నేర్చుకోవడం అనేది పాఠ్య పుస్తకాలకే పరిమితం కారాదని, ఆందోళన, పోటీతత్వం అధిగమించేలా పరీక్షల విధానాలను సంస్కరించాలని, జాతీయ విద్యాప్రణాళికచట్టం దానికి అనుగుణంగా రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్టం 2011 రూపొందించారు. ఇది నిజంగా మనదేశ రాష్ట్ర విద్యారంగంలో ఓ విప్లవాత్మకమైన మార్పు. ఎంతో పరిశోధనచేసి రచించిన విద్యవిషయక ఆధారపత్రాల ఆధారంగా తయారుచేసిన ఈచట్ట నిర్మాణం పాతచదువులకు ఎంతో విభిన్నంగా ఉంది. దాని గురించి అన్ని పాఠశాలల్లోనూ ఎన్నో చర్చలు జరిగాయి. ఎన్‌సిఈఆర్‌టి, ఎస్‌సిఈఆర్‌టి పరిశోధనలు ఉపాధ్యాయులకు చేరాలి.

విద్యా ప్రణాళికచట్టం 2011 ప్రాతిపదికగా తీసుకొని తయారుచేసిన పాఠ్యపుస్తకాలు బట్టీ విధానానికి దూరంగా ఉన్నాయి. పిల్లల సమగ్ర అభివృద్ధికోసం ఈ పాఠ్యపుస్తకాలు అవకాశాలు కల్పించాయి. తెలుగు, ఇంగ్లీషు, హిందీ, పాఠ్యపుస్తకాలు పిల్లల భాషకు మరింత మెరుగులు దిద్దేలా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ సొంతగా మాట్లాడేందుకు సృజనాత్మకంగా రచించేందుకు అవకాశాలు కల్పించాయి. మంచి సాహిత్య రుచులను పిల్లలకు చూపాయి. వల్లెవేసే కష్టమైన ప్రక్రియ నుంచి పిల్లలను స్వతంత్రులుగా, ఆలోచనాల పరులుగా తయారు కావడానికి అవకాశాలు వచ్చాయి. కేవలం 13మంది పిల్లలకే లెక్కలు తెలుసు అన్న కఠోరసత్యం ఎవరినైనా ఎంతో బాధిస్తుంది. కొత్త పాఠ్యపుస్తకాల్లో యాక్టివిటీస్ ద్వారా 70 శాతం మంది పిల్లలు లెక్కలను తామే సొంతగా చేయడంలో వెనుకంజ వేయరని తెలుస్తోంది. సైన్స్ అంటే పెద్ద ఉద్దండం కానేకాదని తెలుసుకున్నారు. తమచుట్టూ ఉన్న వస్తు సామాగ్రిలో ప్రకృతిలో నిత్యం ప్రయోగపూర్వకంగా తెలుసుకునేటట్లు కొత్త పుస్తకాలు రూపుదిద్దుకున్నాయి. సాంఘికమంటే పిల్లలకు ఎంత అయిష్టమో, కేవలం మార్కుల కోసం పేజీల కొద్దీ చదివి రాసే పిల్లలకు మన చరిత్రలోని అద్భుతాలను ఈ భూమిని ప్రజలను సంఘాన్ని, ఆర్థిక వ్యవస్థను ఎంతో సులువుగా అర్థం చేసుకునేటట్లు ఈ పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. పరీక్షల విధానం పిల్లలను దోషులుగా చూపడానికి, న్యూనతా భావానికి గురయ్యేలా చేయడానికి, ఒత్తిడి, ఆందోళనను పెంచడానికి కారణమవుతోంది. దీన్ని కూడా సమూలంగా మార్పులు చేసింది ఈ చట్టం.

పరీక్షలు పిల్లలను కేవలం అంచనా వేయడానికే పరిమితం కాకుండా వారు నేర్చుకోవడానికి దోహదపడాలన్ని, మూల్యాంకనం నెలకోసారి కాకుండా నిరంతరం సమగ్రంగా నిర్వహించాలని, బోధనాభ్యాస ప్రక్రియలో అంతర్భాగంగా చేయాలని తెలియజేస్తుంది. ఇంత బాగున్నా ఈ ప్రణాళిక దానికి తగినట్లుగా రచించిన పాఠ్య పుస్తకాలు అద్భుతమైన మార్పు. మార్పులకు కారకులైన వారందరికీ కృతజ్ఞతలు. చెప్పుకోవడానికి ఎంతో బాగున్నా ఈ పాఠ్య పుస్తకాలు అమలు చేసే విధానం గురించే విచారం కలుగుతోంది. పుస్తకాలను సరిగ్గా అమలు పరచడానికి ఉపాధ్యాయులు సంసిద్ధులు కావాలి. ఇప్పటివరకు ఏకధాటిగా పాఠాలు చెప్పి, నోట్సులు చెప్పి పరీక్షలు పెట్టి, పిల్లలు తెచ్చుకున్న మార్కులు మా గొప్పతనమే అని చంకలు గుద్దుకునే ఉపాధ్యాయులకు ఎంతో చిరాకు ఈ పాఠ్య పుస్తకాలు. ఇక్కడ పిల్లలతో చెప్పడానికి బదులు ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి ఎన్నో విషయాలను కొత్తగా కనుక్కోవాలి. ఉపాధ్యాయుడు కూడా నిరంతర విద్యార్థిగా ఉండాలి. విద్యార్థుల నుంచి వచ్చే అసంఖ్యాకమైన కొత్త ఆలోచనలు ఆస్వాదించాలి.

పిల్లలు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి అనేక అవకాశాలు కల్పించాలి. బహువిధాలైన సమాధానాలు రావడానికి నిత్యజీవితంలో వారు నేర్చుకున్నవాటిని అన్వయించడానికి వీలుగా ఉపాధ్యాయుడి పాఠ్య ప్రణాళిక ఉండాలి. ప్రాజెక్టు పనులు, సెమినార్లు, ప్రదర్శనలు, పరిశీనలు, ప్రయోగాలు, ఫీల్డు ట్రిప్పులు, ఇంటర్వ్యూలు, సొంత రచనలు, చదువులో భాగం చేసుకోగలగాలి. మార్కెట్లో పాఠ్య పుస్తకాలు సరిగ్గా రాలేదు. స్టడీ మెటీరియల్స్ వచ్చేశాయి. ఈ పుస్తకాల్లో జ్ఞానమేముంది అని తన సొంత సిలబస్‌లతో కొన్ని పాఠశాలలు కొన్ని వేల రూపాయలతో తమ సొంత పుస్తకాలను అమ్ముతున్నారు. వీటన్నిటి మధ్య విద్యార్థులు వారి తల్లిదండ్రులు చదువుల గురించి సరైన నిర్ణయం తీసుకోలేక ఇంటి చుట్టూ తిరిగే పిఆర్‌ఒల చేతిలో కీలుబొమ్మలవుతున్నారు. ఈ సమాజం సరైన దారిలో నడవాలంటే విజ్ఞులైన పౌరులుగా ఈనాటి విద్యార్థులు తయారవ్వాలంటే తరగత గదుల్లో విద్యా లోతులు తెలిసిన ఉపాధ్యాయుడి ద్వారానే సాధ్యమవుతుంది.

విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఏడాది ప్రవేశాల పరిస్థితి, మౌలిక వసతులు, జిల్లాలో విద్యాహక్కు చట్టం అమలు తదితర అంశాలపై 'ప్రజాశక్తి' ముఖాముఖిలో వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాలు ఎలా ఉండబోతున్నాయి? ప్రవేశాల పెంపునకు తీసుకున్న చర్యలు ఏమిటి?

ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం ప్రవేశాలు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులంతా విద్యార్థులకు పలురకాల యాక్టివిటీస్‌ను అప్పగిస్తూ వారితో టచ్‌లోనే ఉన్నారు. వారంతా వేరే స్కూళ్ల వైపు చూసే అవకాశం లేదు. ఈనెల ఒకటో తేదీ నుంచి ఉపాధ్యాయులు గ్రామాల్లోకి వెళ్లి తల్లిదండ్రులను కలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతమంది చేరారనేది ఈ నెలాఖరుకు తెలుస్తుంది.

పాఠశాలల పునఃప్రారంభం నాటికి అదనపు తరగతి గదుల నిర్మాణం సిద్ధం కాకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందా?

ఉన్నత పాఠశాలల్లో 3, 4, 5 తరగతుల విలీనం సందర్భంలో వారికి ఇప్పటికే సర్దుబాటు చేశాం. అదనపు గదులు సిద్ధమైన తర్వాత వారిని అందులోకి తరలిస్తాం. ప్రస్తుతానికి వారికి ఇబ్బందేమీ ఉండదనుకుంటున్నాం. నాడు-నేడులో భాగంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నాం.

జగనన్న విద్యా కానుక కిట్లను ఎప్పుడు అందించనున్నారు? జిల్లాకు పూర్తిస్థాయిలో వచ్చాయా?

పాఠశాల పునఃప్రారంభం రోజునే జగనన్న విద్యా కానుక కిట్లను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు 1,91,394 బ్యాగులు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు 88,396 వచ్చాయి. బెల్టుల సమస్య కొంతవరకు ఉంది. జిల్లాకు 1,34,629 బెల్టులు అవసరమని అడిగాం. ఇంకా జిల్లాకు రావాల్సి ఉంది. నోటు పుస్తకాలు 11,65,038 అవసరం కాగా దాదాపు అన్నీ వచ్చాయి. యూనిఫాం, డిక్షనరీలు జిల్లాకు అవసరమైన మేర పంపారు.

రాగి జావను ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరిస్తోంది. జిల్లాలో ఎంతమంది విద్యార్థులకు ఇవ్వనున్నారు? అందుకోసం చేస్తున్న ఏర్పాట్లు ఏమిటి?

రాగి జావను ఈ ఏడాది మార్చిలో ప్రభుత్వం ప్రారంభించింది. కొన్ని కారణాల వల్ల ఆగింది. పాఠశాలల పునఃప్రారంభం రోజున అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు అవసరమైన 4,158 క్వింటాళ్ల రాగి పిండి, బెల్లం ఇప్పటికే స్కూళ్లకు చేరాయి. రాగి జావ అందించేందుకు జిల్లాకు 1,83,759 గ్లాసులను ప్రభుత్వం పంపింది.

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ పాఠశాల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఎంతవరకు జిల్లాలో అమలయ్యాయి?

విద్యా హక్కు చట్టం ప్రకారం పేద పిల్లలకు కేటాయించాల్సిన 25 శాతం కోటా మేరకు జిల్లాలో 442 విద్యార్థులకు ప్రయివేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించాం.

జిల్లాలో ప్లస్-2కు అప్‌గ్రేడ్ చేసిన ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల చేరిక, నియామకాల పరిస్థితి ఎలా ఉంది?

జిల్లాలో ఆరు ఉన్నత పాఠశాలలను ప్లస్‌కు అప్‌గ్రేడ్ చేశాం. వాటిలో ఒక్కో సెక్షన్‌కు 40 సీట్లు కేటాయించాం. ఇప్పటికే 20 మంది వరకు విద్యార్థులు చేరారు. పుస్తకాలు కూడా అందజేశాం. ప్రతి సబ్జెక్టుకు పిజి అర్హత ఉన్న ఉపాధ్యాయులను నియమించాం.

పాఠశాలల నిర్వహణ గ్రాంట్ల నిధుల రాక కరెంట్ బిలులు, ఇతర ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు చెప్తున్నారు?

జిల్లాలో కొన్ని పాఠశాలలకు మెయింటెనెన్స్ గ్రాంట్ల డబ్బులు ఇవ్వడమైంది. సిఎఫ్‌ఎంఎస్‌లో సాంకేతిక సమస్యల వల్ల డబ్బులు విడుదల కాకపోవడంతో కొన్ని స్కూళ్లకు వేయలేదు. త్వరలో ఆయా స్కూళ్లకు డబ్బులు జమ చేసేందుకు చర్యలు చేపడతాం.

పాఠశాలల్లో చాలాచోట్ల నైట్ వాచ్‌మెన్ లేక దొంగతనాలు, పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. వాటిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకోనున్నారు?

జిల్లాలో మొత్తం 322 ఉన్నత పాఠశాలకు గానూ ఇప్పటివరకు 20 మందే పనిచేస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.ఆరు వేల వేతనంతో కొత్తగా 296 ఖాళీలకు సంబంధించి నియామకాలు పూర్తి చేశాం. మిగిలిన ఆరు చోట్ల కూడా వాచ్‌మెన్ల భర్తీకి చర్యలు తీసుకుంటాం.

తరగతి గదుల డిజిటలైజేషన్‌లో భాగంగా పాఠశాలలకు ప్రభుత్వం కొత్తగా ఏమైనా సౌకర్యాలు కల్పిస్తుందా?

ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్‌లో భాగంగా రూ.1.20 లక్షల విలువ చేసే లేటెస్ట్ డిజిటల్ స్క్రీన్ బోర్డులను అందించనుంది. తరగతి గదుల్లో వీటిని మల్టిపర్పజ్ కింద వినియోగించొచ్చు. జిల్లాలో మొత్తం 289 పాఠశాలలకు వీటిని అందించనున్నాం. వీటిలో 195 ప్రాథమిక, ఒక ప్రాథమికోన్నత, 93 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

డిగ్రీలో మార్పులు.. సింగిల్ సబ్జెక్టు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

విద్యా విధానాల్లో నూతన మార్పులు వస్తున్నాయి. డిగ్రీ, పిజి కోర్సుల్లో కొత్త కొత్త సబ్జెక్టులు, కొత్త విధానాలు వస్తున్నాయి. ఇటీవల తెలుగు రాష్ట్రాలు తీసుకున్న నిర్ణయాలతో విద్యార్థులకు మంచి జరగనుంది. ఎందుకంటే డిగ్రీ కోర్సులో కొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఎపి విద్యా మండలి తెలిపింది. డిగ్రీలో ఉన్న మూడు ప్రధాన సబ్జెక్టుల స్థానంలో ఒకే సబ్జెక్టును తీసుకురానున్నారు. ఒక ప్రధాన సబ్జెక్టుతో పాటు మరో మైనర్ సబ్జెక్టునూ ఎంపిక చేసుకునే అవకాశాన్ని కల్పించారు. వీటితో పాటు, లాంగ్వేజెస్, స్కిల్ కోర్సులుంటాయి. యుజిసి రూపొందించిన కరిక్యులమ్ అండ్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ ఫర్ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్‌లో (సిసిఎఫ్‌యుపి)లో భాగంగా ఈ విధానాన్ని తీసుకొస్తున్నట్లు విద్యామండలి తెలిపింది.

ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అన్ని కళాశాలల్లో అమలు చేయనున్నారు. మైనర్, మేజర్ సబ్జెక్టుల్లో సైన్స్‌తో పాటు.. మేజర్ సబ్జెక్టుగా సైన్స్ సబ్జెక్ట్ తీసుకుంటే మైనర్ సబ్జెక్టుగా ఆర్ట్స్ సబ్జెక్టును కూడా ఎంపిక చేసుకునే వెసులుబాటు కల్పించారు.

డిగ్రీలో సిఎస్ఇ కోర్సు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

బిటెక్‌లో సిఎస్‌సి కోర్సులో సీటు దక్కించుకోలేని విద్యార్థులకు అవకాశం కల్పించడంలో భాగంగా డిగ్రీలో ఈ ఏడాది నుంచి కొత్తగా బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్ పేరుతో నాలుగేళ్ల కోర్సు ప్రవేశపెట్టారు. ఇది ఇంజినీరింగ్ సిఎస్ఇ కోర్సుతో సమానమని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బిటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ సీట్లు పరిమితంగా ఉన్నాయి. చాలామందికి సీట్లు దొరక్కపోవడంతో వేరే కోర్సులు చేస్తున్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో సీటు పొందడం కోసం రూ.లక్షలు ఖర్చు పెడుతున్నారు. కాబట్టి బిటెక్‌లో సీట్ దక్కించుకోలేని వారు, ఎంసెట్ రాయని వారు 'దోస్త్' వెబ్‌సైట్ ద్వారా ఇందులో అడ్మిషన్స్ పొందవచ్చని అధికారులు తెలిపారు.

ప్రస్తుతానికి 11 ప్రభుత్వ డిగ్రీ, అటానమస్ కాలేజీలకు 60 సీట్ల చొప్పున అనుమతి ఇచ్చారు. దీంతోపాటు పలు సెక్టార్ కౌన్సిల్ కోర్సులనూ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. అయితే ఈ కోర్సులకు ఇంటర్‌షిప్ తప్పనిసరి. కాగా, వారికి స్టైఫండ్ కూడా ఇస్తారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెడుతున్న ఈ కోర్సుల్లో బిబిఎ రీటైలింగ్, బిఎస్‌సి ఫిజికల్ సైన్స్, బిబిఎ ఈ-కామర్స్ ఆపరేషన్స్, బిఎ కంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్, బిబిఎ లాజిస్టిక్స్ వంటి పూర్తిస్థాయి మూడేళ్ల డిగ్రీ కోర్సులున్నాయి. ఈ కోర్సులనూ దోస్త్ ద్వారానే భర్తీ చేస్తారు.

వాట్ నెక్ట్స్?

టెన్త్, ఇంటర్ తరువాత? - 'ఏ దారిలో' వెళ్లాలో తేల్చుకోండి..!

టెన్త్, ఇంటర్ తర్వాత ఇప్పుడు ఎన్నో కెరీర్ దారులున్నాయి. భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా కెరీర్‌ను తీర్చిదిద్దుకునేందుకు ఇదే సరైన సమయం. మన దేశంలో లక్షల మంది విద్యనభ్యసిస్తున్నా వారిలో ఉన్నత విద్యావకాశాలు మాత్రం కొంతమందికే లభిస్తున్నాయి. చదువుల విషయానికి వస్తే ప్రాధాన్యంలో ఇప్పటికీ మెడిసిన్, ఇంజినీరింగ్ అగ్రస్థానంలో ఉన్నాయి. సాధారణ ఇంజినీరింగ్ కాలేజీలో చదవడం కంటే ఐఐటి, ఎన్ఐటి వంటి వాటికే డిమాండ్ ఉంటోంది. ప్రస్తుతం ఉన్న సంప్రదాయ సబ్జెక్టులతోపాటు సరికొత్త విభాగాలు వస్తున్నాయి. మెడిసిన్, కాకుంటే ఫోరెన్సిక్ సైన్స్, నానో టెక్నాలజీ, ఇంజినీరింగ్ వద్దనుకుంటే చార్టర్డ్ అకౌంటెన్సీ, అక్చూరియల్ ఇలా పలు రకాల కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా బీపీఓ, రిటైల్ మేనేజ్‌మెంట్ వంటి రంగాలు నేడు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నాయి. ఏయే విభాగాల వారికి ఎలాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయో అవగాహన ఏర్పడితే చాలు, వివరాలు తెలుసుకోవడం ఇప్పుడు సులువు. వాటిపై అవగాహన ఉన్నవారి నుంచే కాకుండా అదనపు సమాచారం కోసం ఇంటర్నెట్‌లో వెతుక్కోవచ్చు. కోర్సుల ఎంపిక అనేది జీవితాన్ని నిర్ణయించేది. అందుకే ఆచితూచి అడుగు వేయాలి.

ఇండస్ట్రియల్, విజువల్, కమ్యూనికేషన్ డిజైనర్స్

ఇందులో గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్ డిజైన్, టెక్స్‌టైల్స్ డిజైన్, ఇండస్ట్రియల్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, ఫర్నిచర్ డిజైన్, ఫ్యాషన్, జ్యుయెలరీ డిజైన్, ఇంటీరియల్, ఎగ్జిబిషన్, థియేటర్ మొదలైనవి ఉంటాయి. ఈ రంగాలపై ఆసక్తి ఉన్నవారికి తయారీ, నిర్వహణ తదితర విభాగాల్లో ఉద్యోగావకాశాలు ఉంటాయి.

స్టడీ/ట్రైయినింగ్

ఇంటర్ పాసైన వారికి నాలుగేళ్ల ఇండస్ట్రియల్ డిజైన్ కోర్సును అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆఫర్ చేస్తోంది. ఇందులో నాలుగు ఫ్యాకల్టీ స్ట్రీమ్‌లు ఉన్నాయి.

ఇండస్ట్రియల్ డిజైన్

ప్రొడక్ట్ డిజైన్, ఫర్నీచర్ డిజైన్, ఇంటీరియల్ డిజైన్, సిరా మిక్ అండ్ గ్లాస్‌డిజైన్.

విజువల్ కమ్యూనికేషన్

ఇందులో గ్రాఫిక్ డిజైన్, వీడియో ప్రోగ్రామింగ్, యానిమేషన్ ఫిల్మ్‌డిజైన్, ఫిల్మ్ అండ్ వీడియో కమ్యూనికేషన్స్ ఉన్నాయి.

టెక్స్‌టైల్ అండ్ అప్పారెల్ డిజైనింగ్

ఇందులో టెక్స్‌టైల్ డిజైన్, ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ అప్పారెల్ టెక్స్‌టెల్ డిజైన్ స్పెషలైజేషన్లు ఉన్నాయి. అహ్మదాబాద్ క్యాంపస్‌తోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఎన్ఐడి (ప్రస్తుతం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో నిర్వహిస్తున్నారు) కూడా నాలుగేళ్ల బ్యాచిలర్ డిగ్రీని అందిస్తోంది. విజయవాడ ఎన్‌డిఐ 60 సీట్లతో ఆరంభమైంది. ఇక్కడ ఉన్న మూడు స్పెషలైజేషన్స్ – టెక్స్‌టైల్స్ అప్పారెల్, ప్రొడక్ట్ డిజైన్, విజువల్ కమ్యూనికేషన్స్ ఉన్నాయి. రెండున్నరేళ్ల పీజీ కోర్సులను అహ్మదాబాద్, గాంధీనగర్, బెంగళూరు క్యాంపస్‌లో మాత్రమే అందిస్తున్నారు. గ్రాఫిక్ డిజైనింగ్‌ఆర్ట్స్ స్కూల్‌లో నేర్పిస్తారు. విజువల్ కమ్యూనికేషన్స్ కోర్సులు అహదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌తోపాటు, పూణె, చెన్నైలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఉన్నాయి.

ఫ్యాషన్ ఇండస్ట్రీ

ఎవరైనా ఒక అద్భుతమైన బొమ్మను తయారు చేస్తే అది కళ.. కానీ ఆ బొమ్మకు ఏదైనా ఉపయోగం ఉంటే అది డిజైన్ పీస్ అవుతుంది. ప్రస్తుతం ఏ వస్తువుకైనా డిజైనింగ్ ముఖ్యం. సాధారణ పద్ధతిలో, ఆకర్షించిన రీతిలో తయారు చేస్తే ఎవరికీ నచ్చదు. సృజనాత్మకంగా తయారయ్యే వస్తువులకు ఎక్కువ డిమాండ్ ఉంటుంది. అదే డిజైనింగ్ కోర్సుకు పునాది. వ్యక్తుల సృజనాత్మకతకు మెరుగులు పెట్టడానికి జాతీయ స్థాయి నుంచి ప్రాంతీయ స్థాయి వరకు పలు డిజైనింగ్ ఇన్‌స్టిట్యూట్లు ఉన్నాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీకి తోడు పలు ఇతర సంస్థలు డిజైనింగ్ కోర్సులను అందిస్తున్నాయి. దుస్తుల నుంచి చెప్పుల వరకు డిజైనింగ్‌లో రకరకాల కోర్సులున్నాయి. ఇవి కాకుండా దేశంలోని చాలా పాలిటెక్నిక్‌లు, ఇతర వొకేషనల్ కాలేజీల్లోనూ ఈ కోర్సు ఉంది. ఇంటర్ తర్వాత డిగ్రీలో టెక్స్‌టైల్స్ స్పెషలైజేషన్ తీసుకోవడమో, బీఎస్సీ హోంసైన్స్ చేసినవారు ఎమ్మెస్సీ టెక్స్‌టైల్ డిజైనింగ్ తీసుకోవడమో చేయవచ్చు.

ఇందులో ప్రధానంగా ఉండే విభాగాలు

డిజైనింగ్ డిపార్‌మెంట్ : డిజైనర్స్, కట్టింగ్ అసిస్టెంట్, స్కెచింగ్ అసిస్టెంట్స్, జూనియర్ డిజైనర్. మార్కెటింగ్ అండ్ మర్కండైజింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ డిపార్ట్‌మెంట్, ఫ్యాషన్ కో–ఆర్డినేటర్స్

ఉద్యోగావకాశాలు

టెక్స్‌టైల్, హ్యాండ్‌లూమ్, గార్మెంట్ ఎగుమతి విభాగాల్లో రిటైల్, హోల్‌సేల్ విభాగాల్లో, గవర్నమెంట్ /సెమీ గవర్నమెంట్ టెక్స్‌టైల్స్, హ్యాండ్‌లూమ్ విభాగాల్లో, ఫ్యాషన్ షో ఆర్గనైజర్లు, ఫ్యాషన్ పబ్లిషర్స్, టీవీ/ఫిల్మ్ ఫ్యాషన్ ప్రోగ్రామ్ ప్రొడ్యూసర్లుగా/ కాస్ట్యూమ్ డిజైనర్లుగా పనిచేయవచ్చు.

స్టడీ : డిగ్రీ, డిప్లొమా, పీజీ డిప్లొమా, బ్యాబిలర్, మాస్టర్ డిగ్రీ మొదలైనవి ఇందులో ఉంటాయి. కోర్సును బట్టి ఇంటర్/డిగ్రీ అర్హతతో చేరాల్సి ఉంటుంది. దేశంలోని నిఫ్ట్‌లు, అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్స్ టెక్నాలజీలో ఈ కోర్సులు ఉన్నాయి.

బ్యూటీకేర్

భారతదేశంలో ప్రస్తుతం అందంపై జరుగుతున్నంత వ్యాపారం గతంలో ఎప్పుడూ లేదు. సుష్మితాసేన్, ఐశ్వర్యారాయ్, డయానా, హైడెన్, ప్రియాంక చోప్రా, దియామీర్జా, యుక్తాముఖి మొదలైన భారతీయ మహిళలు అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతో అందరి దృష్టి దీనిపై పడింది. వ్యాపార పరంగానే కాదు సగటు భారతీయులు ఇప్పుడు మేకప్‌లపై దృష్టి సారిస్తున్నారు. పని చేస్తున్న మహిళలైతే తమ ఆదాయంలో ఎంతో కొంత భాగాన్ని అందంగా ఉండటం కోసం వెచ్చిస్తున్నారు. ఈ రంగంలోకి వెళ్లాలనుకునేవారికి వయసు సంబంధించిన నిబంధనలేమీ లేకపోవడం ఒక లాభం. బ్యూటీ రంగంలో రూ.10 వేల నుంచి వేతనాలు లభిస్తాయి. రాష్ట్రంలో పేరొందిన చాలా సంస్థలు బ్యూటీకి సంబంధించిన కోర్సులు అందిస్తున్నాయి. అయితే హైదరాబాద్‌లోని అనూప్ సంస్థ మాత్రం జెన్‌టియుతో కలిసి బ్యూటీకేర్‌లో పలు డిగ్రీ, డిప్లొమాలను అందిస్తోంది. దీంతో అనూప్ సర్టిఫికెట్ ఇతర డిగ్రీ సర్టిఫికెట్‌ల మాదిరిగానే ప్రభుత్వ గుర్తింపు పొందింది.

కామర్స్ విద్యార్థులకు ఉండే అవకాశాలు

ఇంటర్ తరువాత పరీక్షలు

1.లా
2.బ్యాచిలర్ ఆఫ్ బిజెనెస్
3.స్టడీస్ లాంగ్వేజ్ కోర్సులు
4.హోటల్ మేనేజ్‌మెంట్
5.ఫ్యాషన్ డిజైనింగ్
6.సీఏ/సీపీటీ
7.సీఎస్ (ఫౌండేషన్)

పోటీ పరీక్షలు

1.బ్యాకింగ్, ఎస్ఎస్‌బి/ఎయిర్
2.ఫోర్స్ అకౌంట్స్, సివిల్
3.సర్వీసెస్,సెంట్రల్, సర్వీసెస్
4.లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్
5.కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్
6.మాస్టర్ ఆఫ్ బిజెనెస్
7.అడ్మినిస్ట్రేషన్

సెంట్రల్ సర్వీసెస్

సెంట్రల్ ఎక్సైజ్ అండ్ ఇన్‌కమ్ టాక్స్, ఇండియన్ అడిట్ అండ్ అకౌంట్స్, రెవెన్యూ సర్వీసెస్, రైల్వే/డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్, ఇండియన్ ఎకనామిక్స్ సర్వీస్, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీసెస్.

గ్రాడ్యుయేషన్ , పోస్ట్ గ్రాడ్యుయేషన్,
ప్రొఫెషనల్ ట్రయినింగ్
బిజినెస్ ఎకనామిక్స్
చార్టర్ అకౌంటెంట్
ఫైనాన్స్ కంట్రోల్
ఫైనాన్స్ ఎనలిస్ట్
ఎంఏ ఎకనామిక్స్
మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్
ఎంఏ అపరేషనల్ రీసెర్చ్ స్టాటిస్టిక్స్ మాస్ కమ్యూనికేషన్స్
బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్స్
ఫారిన్ ట్రేడ్
మార్కెటింగ్
ఫారిన్ లాంగ్వేజెస్
కంపెనీ సెక్రటరీషిప్

గ్రాడ్యుయేషన్ తర్వాత ఉద్యోగ అవకాశాలు
మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్స్
జూనియర్, అకౌంటెంట్స్ ఆడిటర్
బుక్ కీపర్స్, సొంత వ్యాపారం

డిప్లొమా కోర్సులు :
అకౌంటెన్సీ, కమర్షియల్ డిప్లొమా
బుక్ కీపింగ్ అండ్ అకౌంటెన్సీ
ప్రోగ్రామింగ్ (కంప్యూటర్స్). ◆

తరగతి గదిలో చదువుతున్న విద్యార్థులు

ఆధునిక బోధనకు చిరునామా 'సంస్కార్' ఇంటర్నేషనల్ స్కూల్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

సంస్కార్ ఎడ్యుకేషనల్ సొసైటీని వైద్య వృత్తిలో నిష్ణాతులైన ఐదుగురు డాక్టర్లు బి.హరిప్రసాద్, ఎ.శివప్రసాద్, బి.అన్నాజీరావు, పి.మురళీధర్, టి.వేణుగోపాల్‌చే నగరంలో కోడిరామ్మూర్తి స్టేడియం దగ్గర 2018లో స్థాపించారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రానున్న తరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సదుద్దేశంతో ఆధునిక వాతావరణంలో నాణ్యమైన విద్యను, బోధనను అందిస్తున్నారు. బాధ్యత గల పౌరులను తయారు చేయడంలో సంస్కార్ తోడ్పడుతుంది. తరగతి గదికి మించిన విద్యను నైపుణ్యాన్ని అందించాలనే ఏకైక లక్ష్యంతో సంస్కార్ అడుగులను ముందుకు వేస్తూ అదే బాటలో విద్యార్థులను నడిపిస్తున్నందుకు గర్వకారణంగా ఉంది. మా పాఠశాల సిబ్బంది ఎల్లవేళలా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్నేహపూర్వక వాతావరణంలో లక్ష్యసాధనకు నిరంతరం శ్రమిస్తున్నారు.

సంక్రాంతి సంబరాలలో పలు వేషధారణల్లో చిన్నారులు

ప్రత్యేకతలు

- పూర్వ ప్రాథమిక దశ సమ్మిళిత పాఠ్యప్రణాళిక (కేంబ్రిడ్జి, మాంటిస్సోరి), విద్యార్థి కేంద్రీకృత విద్యా విధానం, కృత్యాధార బోధనాభ్యాసనం (ఆక్టివిటీస్, బేస్డ్ లెర్నింగ్)
- విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి ఆటలు, పాటలు, నృత్యాలు ద్వారా విద్యాబోధన... పాఠశాల ప్రాంగణంలో మొత్తం (ఇంగ్లీష్) మాట్లాడడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అనుభవజ్ఞులైన నిపుణులు ఆధ్వర్యాన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం. డిజిటల్ తరగతి గదులు.
- పరిమిత విద్యార్థుల సంఖ్య... ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ... ఒత్తిడి లేని విద్యా విధానం... అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన.

సహ పాఠ్య కార్యక్రమాలు

- ఎవి ల్యాబ్ సైన్స్ ప్రయోగశాల, ప్రాజెక్టులు, క్విజ్, వక్తృత, వ్యాసరచన పోటీలు, కంప్యూటర్ ల్యాబ్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్.

అదనపు బోధన కార్యక్రమాలు

- చెస్, టేబుల్ టెన్నిస్, కరాటే, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, సంగీతం, సంప్రదాయ, వెస్టర్న్ డాన్స్.

పోటీ పరీక్షలకు...

- (సిబిఎస్ఇ), ఐఐటి వంటి పోటీ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో భవిష్యత్‌లో ఎదుర్కొనే విధంగా పిల్లవాడిని తీర్చిదిద్దుట స్కూల్ ప్రత్యేకత.

విద్యార్థులకు అనుగుణంగా విద్యాబోధన

'ఓక్లాండ్' ప్రిన్సిపాల్ మధులత

ప్రజాశక్తి - టెక్కలి

విద్యాబోధనలో మార్పులు చోటు చేసుకుంటున్న సందర్భంగా వాటిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ... వాటికి అనుగుణంగా విద్యాబోధన ఉంటుందని ఓక్లాండ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లా మధులత అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం దృష్ట్యా 'ప్రజాశక్తి'తో ఆమె మాట్లాడారు. మంచి విద్య అందిస్తునే వాటితో పాటు సమాజంలోని అంశాలను జోడిస్తూ... విద్యాబోధనలో తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందివ్వాలనే ఉద్దేశంతో ఈ స్కూల్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యా యుల సహకారంతో గడచిన ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించామన్నారు. తమ స్కూల్‌లో చేరే విద్యార్థులకు అన్ని రంగాల్లో శ్రమించే విధంగా ప్రణాళికాపరంగా కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని అన్నారు. భవిష్యత్ జీవితానికి ఉపయోగపడే విధంగా చదువు ఉండాలన్న లక్ష్యంతో సిబిఎస్ఇ సిలబస్ ద్వారానే బోధన చేపడుతున్నామని తెలిపారు. తమ స్కూల్‌లో చదివే విద్యార్థులు భవిష్యత్‌లో తమ కాళ్లపై తాము నిలబడేలా తయారు చేయనున్నామని అన్నారు. తమ స్కూల్ విద్యార్థులకు ట్రిబుల్ ఐటి విద్యనూ పరిచయం చేయనున్నామని, ఇందుకు చిన్నస్థాయి తరగతుల నుంచే ప్రణాళిక రూపొందిం చామని తెలిపారు. ఒక్కో ఏడాది ఉన్నత పాఠశాల తరగతులు వారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతేడాది ఉన్న 8వ తరగతి విద్యార్థులతోనే ఈ ఏడాది 9వ తరగతి తరగతులు ప్రారంభించనున్నామని అన్నారు. క్రమేపీ పదో తరగతి వరకు పాఠశాల తరగతులు ఉంటాయని తెలిపారు. స్థానికంగా ఉన్న ఉపాధ్యాయుల్లోని నైపుణ్యాలను గుర్తించి వారి ద్వారా విద్యార్థులకు బోధిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులకు కూడా బోధనలో మెళకువలను నేర్చుకుని వాటిని తరగతి గదిలో వినియోగించేలా శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థుల రాకపోకలకు వీలుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఆధునాతమైన వనరులతో టెక్నాలజీని అందిపుచ్చుకునే విధంగా తరగతి గదులు తీర్చిదిద్దామ న్నారు. త్వరలో డిజిటల్ విద్యాబోధనకు శ్రీకారం చుట్టనున్నామన్నారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ వంటివి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. కార్పొరేట్ విద్యను తక్కువ ఫీజులతో అందివ్వనున్న విద్యా సంస్థ ఒక్క ఓక్లాండ్ అంతర్జాతీయ స్కూల్ మాత్రమేనని మధులత అన్నారు.

ప్రగతి సాధించిన విద్యార్థులతో మధులత

క్రమశిక్షణకు మారుపేరు 'బిఎస్‌జెఆర్'

టెక్కలి : డివిజన్, నియోజకవర్గ కేంద్రమైన టెక్కలి వంటి పట్టణాల్లో పలు విద్యా సంస్థల ద్వారా అందుతున్న విద్యని అందుకుని వాటిని సద్వినియోగం చేసుకునే క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనా సరళిలో ఇంకా మార్పులు రావల్సి ఉందని బిఎస్‌జెఆర్ విద్యాసంస్థల కరస్పాడెంట్ కోత మురళీధర్ అభిప్రాయపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. గత 35 ఏళ్లుగా శాలివాహన రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీని ప్రారంభించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు నైతిక విలువలు అందించే క్రమంలో ఏర్పాటైన విద్యా సంస్థ తమదని అన్నారు. నైతికత, స్వశక్తిమీద ఆధారపడి జీవించడం వంటి శాస్త్రీయ ఆలోచనా దృక్పథంతో విద్యార్థులకు బోధన అందించామని అన్నారు. ఈ ఆలోచనా విధానంతోనే ఎల్‌కెజి నుంచి పిజి వరకు పలు కోర్సులు అందిస్తున్నామని అన్నారు.





భవిష్యత్‌కు భరోసా విశాఖి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

అధునాతన సౌకర్యాలు, నిష్ణాతులైన అర్హత అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు, విలువలతో కూడిన విద్య, శత శాతం ఫలితాలతో అనుభవం అగ్రగామి నిలిచిన ఆ విద్యా సంస్థ విశాఖ స్కూల్. నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, ఐఎస్ఒ సర్టిఫైడ్ ఆమోదం పొందింది. నగరంలోని నడిబొడ్డున బ్యాంకర్స్ కాలనీలోని మరిన్ని కొత్త హంగులతో నాణ్యమైన విద్య అందించి విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దేందుకు సిద్ధమయ్యారు. విద్యా రంగంలో 40 ఏళ్ల అనుభవం ఉన్న మధు మాస్టారు ఇప్పుడు విశాఖ స్కూల్‌కు పూర్వ వైభవం తీసుకోచ్చేందుకు మరింత శ్రద్ధ వహించనున్నారు. బోధనలో నాణ్యత ప్రథమ స్థానంలో నిలిచింది. విలువలకు ప్రాధాన్యత, ప్రతిష్టమైన ప్రణాళికతో నిర్ధిష్టమైన ఆలోచనతో నూతన విద్యా విధానానికి అనుగుణంగా ఉపాధ్యాయ బృందంతో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు బోధనకు సరికొత్త నిర్వచనం అందించేందుకు రేపటి దిశగా ముందడుగు వేస్తున్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో పిల్లల అత్యుత్తమ కెరియర్‌కు బాటలు వేయనున్నారు.

విశాలమైన ప్రాంగణం, క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనలో మూడు దశాబ్ధాలుగా తిరిగి లేని ప్రస్థానం దీనికి నిదర్శనం. పాఠశాలలో చదివిన వారిలో అత్యధిక మంది సైంటిస్టులు, ఇంజినీర్లు, వైద్యులుగా వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఫలితాలు సాధించడం వెనుక విశాఖ స్కూల్ యాజమాన్యం పట్టుదల, కృషి ఎంతో ఉంది. సాధారణ పిల్లలను అసాధారణ విద్యావంతులుగా తీర్చిదిద్దడం ప్రత్యేకతగా నిలిచింది. సాంకేతికత పురోగమన లీడ్‌తో అనుసంధానం పిక్-ఎ, బుక్ క్లబ్ శ్రీలంకతో అనుసంధానం, ఐఐటి, నీట్ ఫౌండేషన్ తరగతులు, హైదరాబాద్‌కు చెందిన బ్రెయిన్ మ్యాపింగ్ అకాడమీ నిర్వహణలో తరగతుల బోధన చేపట్టనున్నారు. కాకినాడ (ఐఇసిఇ) సహకారంతో కమ్యూనికేషన్ అండ్ స్కిల్స్ తరగతులు నిర్వహించనున్నారు.

విశాఖ స్కూల్

స్కూల్ ప్రత్యేకతలు

- తరగతికి 20 మంది విద్యార్థులకే పరిమితం
- డిజిటల్ క్లాస్ రూమ్స్ స్కూల్ ప్రధాన ప్రత్యేకతగా నిలిచింది
- విద్యార్థులకు ప్రాక్టికల్ విజ్ఞానం కోసం సైన్స్ ల్యాబ్
- విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు లైబ్రరీ సౌకర్యం
- విద్యార్థులను భాగస్వామ్యం చేసేలా క్విజ్ కాంపిటేషన్, టాలెంట్ ఎగ్జామ్స్, సైన్స్ ఎగ్జిబిషన్స్, స్టూడెంట్ కౌన్సెలింగ్ ప్రోగ్రాం తదితర కరికులం ఆక్టివిటీస్ నిర్వహిస్తున్నారు
- పిల్లలకు ఆరోగ్యంతో పాటు ఉల్లాసం, యోగా, డాన్స్, సంగీతం, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహిస్తున్నారు.
- విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేలా తర్ఫీదిస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా

విద్యార్థుల భవిష్యత్తు భరోసా నిచ్చేలా పటిష్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నాం. 40 ఏళ్ల అనుభవంతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. అందరికీ అందుబాటులో ఫీజులు. సాధారణ విద్యార్థులను సైతం ప్రతిభవంతులుగా చేసేలా తరగతులు నిర్వహిస్తున్నాం. 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఆసక్తిగల వారు మమ్మల్ని సంప్రదించవచ్చు.

- డాక్టర్ కమ్మినాన మధుసూదనరావు,
చైర్మన్, విశాఖ స్కూల్

శ్రీరామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి
స్థాపితం :1997
శ్రీ జ్ఞానజ్యోతి హైస్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
నర్సరీ - 10వ తరగతి వరకు
మారుతీనగర్-2, నరసన్నపేట శ్రీకాకుళం జిల్లా.
10వ తరగతి ఫలితాలు (2022-2023)లో అఖండ విజయం చేకూర్చిన మా విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు వారి తల్లిదండ్రులకు, మా శ్రేయోభిలాషులకు అధ్యాపక బృందానికి కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నాము - మేనేజ్‌మెంట్
588 / 600
శిమ్మ వెంకటేష్ H.T.No.2301111200
జి.వృద్ధి H.T.No. 2301111196 584 / 600
సి.హెచ్. రేవతి H.T.No. 2301111687 581 / 600
ఎస్. పూజ H.T.No. 2301111547 578 / 600
జి.శిరీష H.T.No. 2301111956 578 / 600
శ్రీ మిత్ర IIT అకాడమి ఆధ్వర్యములో IIT&NEET శిక్షణ
అడ్మిషన్లు జరుగుచున్నవి 9290068896 9247201932
LEAD SCHOOL
బస్సు సౌకర్యం కలదు

స్థాపితం : 2001
వికాస్ హైస్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ, L.K.G. to X Class (English Medium)
R.T.C. కాంప్లెక్స్ వెనుక, R.K. నగర్, శ్రీకాకుళం, ఫోన్ : 224730
సెల్ : 94410 50669
School Features & Facilities:
IIT Foundation program for VI to IX class (separte classes).
Digital smart program for creative and Practical learning through LEAD - curriculum.
ABACUS for I to V classes and VEDIC maths for VI and VII classes.
అడ్మిషన్లు జరుగుచున్నవి
స్కూల్ బస్సు సౌకర్యం కలదు
కూన వేణుగోపాల రావు
Rtd. Joint Director of Agriculture
డైరెక్టర్, వికాస్ టాలెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ

వివేకానంద విద్యాకేంద్ర శిశు మందిర్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ) (407/A2/2021)
L.K.G. to X (E.M.)
పాత స్టేట్ బ్యాంక్ వీధి, సోంపేట
ADMISSION OPEN
IIT FOUNDATION (6th to 9th Classes)
విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కలదు
దూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం కలదు
సంప్రదించండి: 9440843649, 8985893444

ADMISSIONS OPEN
LKG TO 10TH CLASS
Remarkable ACHIEVEMENT
"Consistent hard work leads to success. Greatness will come."
SMART SCHOOL
CONGRATS!
595 595 582 581
574 572 570 565
563 555 555
21 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది
Old NH5 Road, KASIBUGGA - PALASA, 08945- 240145, 9666082424

సత్యసాయి విద్యావిహార్
శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్ - ప్రశాంతి నిలయం వారి
శ్రీ సత్యసాయి విద్యావిహార్
(Recognised by the Government of A.P.)
రామకృష్ణాపురం, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా
LKG to 10th Class English medium కరికులం
CBSE కరికులం
రెసిడెన్షియల్ & సెమీ రెసిడెన్షియల్ డే స్కాలర్
స్కూల్ బస్సు సౌకర్యం కలదు
IIT, APRJC, NEET, POLYCET, NAVODAYA మరియు SAINIC SCHOOL ప్రత్యేక శిక్షణ తరగతులు.
నూతన విద్యా విధానానికి అనుగుణంగా పటిష్టమైన ప్రణాళిక, నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం
సంప్రదించు ఫోన్ నెం: 6300015439 9390350869

శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు
మీ.. శ్రేయోభిలాషి

అధ్యాపకులే యాజమాన్యంగా సోంపేట పట్టణంలో ప్రప్రథమంగా.. నూతనంగా.. ప్రారంభించబడిన
శ్రీ కుమార్ జూనియర్ కళాశాల సోంపేట
ఫోన్: 8328506662, 7981791345
జి.గోపాలరావు ప్రిన్సిపాల్
ఇంటర్ గ్రూపులు : MPC, BiPC, MEC, CEC, HEC,
EAMCET, JEE, NEET, DIET CET DEFENCE COACHING
మొదలగు పోటీపరీక్షలలో శిక్షణ ఇవ్వబడును
RTC కాంప్లెక్స్ దగ్గర, డా॥ జయరామయ్య హాస్పటల్ ఎదురుగా, CSR సూపర్ మార్కెట్ వెనుక, సోంపేట

మరో పుట్టపర్తి 'శ్రీసత్యసాయి విద్యా విహార్'

- ఈ ఏడాది 'పది'లో వంద శాతం ఉత్తీర్ణత
- 20 మందికి పైగా 500 మార్కులు

ప్రజాశక్తి- పలాస

మండలంలోని రామకృష్ణాపురం శ్రీసత్యసాయి విద్యా విహార్ ప్రశాంతి నిలయం పాఠశాల మరో పుట్టపర్తిగా దర్శనమిస్తుంది. పాఠశాలలో నిత్యం చదువు, ఆధ్యాత్మికం, యోగా, మెడిటేషన్, డాన్స్, కరాటే, స్కేటింగ్ క్రీడలతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తుంది. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయఢంకా మోగించారు. పాఠశాలలో 30 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. కె.హిమేష్ 585 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. కె.హరిశ్రీ 580 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 550 మార్కులు పైబడి ఆరుగురు సాధించగా, 500 మార్కులు పైబడి 14 మంది సాధించారు.

మండలంలోని రామకృష్ణాపురంలో శ్రీసత్యసాయి విద్యావిహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను 2015లో నెలకొల్పారు. విద్యార్థులకు బాహ్య విద్యతో పాటు బ్రహ్మవిద్య, పదార్థ విద్య, పరమార్థ విద్య, లౌకిక విద్యతో పాటు మానవతా విలువలతో కూడిన నైతిక, ధార్మిక దృక్పథాన్ని అందించి, సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన, పరిపూర్ణ మానవులుగా తీర్చిదిద్దాలనే ప్రధాన ఆశయంతో శ్రీసత్య సాయి విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను స్థాపించామని పాఠశాల కరస్పాండెంట్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి తెలిపారు.

శ్రీసత్యసాయి విద్యా విహార్ పాఠశాల

యోగా చేస్తున్న విద్యార్థులు

ప్రత్యేకతలు

- శాశ్వతమైన సొంత పాఠశాల భవనంతో పాటు, మూడు ఎకరాల్లో ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు ప్రత్యేక నివాస వసతి సదుపాయం
- అన్ని సబ్జెక్టులకు నిపుణులు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది
- అధునాతనమైన పరికరాలతో విశాలమైన సైన్స్, కంప్యూటర్ లేబరేటరీలు
- ఉన్నత తరగతులకు రెగ్యులర్ అకడమిక్స్‌తో పాటు ఐఐటి, నీట్, అబాకస్ ఫౌండేషన్ కోర్సులపై ప్రత్యేక శిక్షణ
- డిజిటల్ కంటెంట్ ద్వారా విద్యా బోధన
- ప్రీ ప్రైమరీ తరగతుల కోసం లీడ్ పబ్లికేషన్స్ సిరీస్ నుంచి ఫొనెటిక్ శబ్దాలతో డిజిటల్ కంటెంట్ విద్యా బోధన
- భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి బాలవికాస్ తరగతులను నిర్వహించడం, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు నిర్దేశించిన విద్యావాహిని కోర్సును అనుసరించడం.
- కళలు, చదరంగం, క్విజ్ పోటీలు, వక్తృత్వం, వ్యాసరచన వంటి సృజనాత్మక సామర్థ్యాలను వెలికి తీసి, ఆయా రంగాల్లో వారికి తర్ఫీదు ఇవ్వడం.
- సమీపంలోని గ్రామాలు, పట్టణాల నుంచి పాఠశాలకు బస్సు సౌకర్యం, రెసిడెన్షియల్, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.
- ఆవు పాలు, పెరుగుతో పాటు పోషక సమతుల్య ఆహారం అందించడం, స్వచ్ఛమైన మినరల్ డ్రింకింగ్ వాటర్ సౌకర్యం
- సంబంధిత పరికరాలతో క్రికెట్, వాలీబాల్, యోగా, మెడిటేషన్ వంటి అన్ని క్రీడలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రోత్సహించడం.
- విధేయత, విశ్వసనీయత, నిబద్ధత, అంకితభావంతో పని చేసే స్కూల్ మేనేజిమెంట్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు.
- సంప్రదించు ఫోన్ నంబర్లు 6300015439, 9390350869

ప్రణాళికాబద్ధ బోధనతో 'రవీంద్రభారతి'

ప్రజాశక్తి - టెక్కలి

తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధనలో మెళకువలను నేర్పుతూ ప్రణాళికాబద్ధంగా విద్యార్థులకు బోధన చేయనున్నామని స్థానిక రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ కొందూరు పద్మజ అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం నేపథ్యంలో 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. తమ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బోధనలో ప్రణాళికను అనుసరించి ఉంటుందన్నారు. చిన్నతనం నుంచే ఐఐటి విద్యకు ఫౌండేషన్ వేయనున్నామని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యతో పాటు, భవిష్యత్‌లో తాను ఏమి కావాలి అనే నిర్ణయం స్వతంత్రంగా తీసుకునే విధంగా ఆలోచనా శక్తిని పెంపొందించనున్నామని తెలిపారు. గడచిన ఏడాది పదో తరగతి ఫలితాల్లో టెక్కలి పట్టణంలో తామే మొదటిస్థానం పొందామన్నారు. అందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చూపిన కృషి ప్రధానమని అన్నారు. గత రెండేళ్ల క్రితం తమ పాఠశాలకు చెందిన విద్యార్థుల బృందం నాసా ఎంపిక చేసే సైన్స్ ప్రాజెక్టుకు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. సాంకేతిక విజ్ఞానం పరంగా కూడా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధనతో పాటు గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, వంటి సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు. స్థానికతను ప్రాధాన్యతను తీసుకుని విద్యార్థుల్లో నిబిడీకృతమైన విజ్ఞానాన్ని వెలికితీసే విధంగా బోధనలో నైపుణ్యం ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో పాటు విద్యార్థుల్లో క్రమ శిక్షణకు ప్రాధాన్యత తీసుకోనున్నామన్నారు. తమ పాఠశాల్లో చేరే విద్యార్థి అన్ని రంగాల్లో ముందుండే విధంగా తయారు చేయనున్నామని తెలిపారు. ఆత్మ రక్షణ కోసం కరాటే, యోగా, ఆధ్యాత్మికత, మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే విధంగా క్లరిక్యులేటివ్ కార్యక్రమాలూ నేర్పుతున్నామని తెలిపారు. తమ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఆట, పాటలతో విద్యాబోధన ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాలకు వస్తే ఆనందంతో పాటు విద్య అందిస్తామన్నారు. అందరికీ అందుబాటులో అధునాతనమైన తరగతి గదుల మధ్య విద్యాబోధన ఉంటుందని పద్మజ తెలిపారు.

వెరీ 'స్మార్ట్'

- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ బోధన
- 99 శాతం ఉత్తీర్ణత

స్మార్ట్ స్కూల్

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఎపి పాఠశాల అనగానే ముందుగా గుర్తొచ్చేది స్మార్ట్ స్కూల్. పాఠశాలలో డిజిటల్ తరగతి గదులతో పాటు అన్ని తరగతి గదుల్లోనూ ఎసి, అధునాతనమైన భవనాలు నడుమ విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందిస్తున్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించి జంట పట్టణాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. పాఠశాలలో పదో తరగతి 21 మంది పరీక్షలు రాయగా, 11 మంది 550 మార్కులు పైబడి సాధించారు. 20 మంది ఉత్తీర్ణత సాధించి విజయ ఢంకా మోగించారు. పాఠశాలకు చెందిన ఎం.సాయి నోమిత, తెప్పల రాధికలకు 585 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. సిహెచ్.మధు హాసిని 582, వట్టి తేజేశ్వరి 581, బందారు సంజనా 574, పట్నాన భూమిక 572, పి.సాయి దర్శన్ 570, ఎస్.భవ్యశ్రీ 565, ఎన్.రితిక 563, టి.గ్రీష్మ 555, టి.సాయిరాజు 555 మార్కులు సాధించారు. విద్యార్థులకు రాష్ట్ర, సిబిఎస్ఇ బోధిస్తూ ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ ఛాలెంజ్‌గా నిలిచారు. పాఠశాలకు అడ్మిషన్ ప్రారంభమయ్యాయని పాఠశాల ఛైర్మన్ ఎ.వి.కె. శాస్త్రి, పాఠశాల కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్ లాభాల రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.వి.శేషుకుమార్ తెలిపారు.

పాఠశాల ప్రత్యేకతలు

- అధునాతనమైన పరికరాలతో విశాలమైన సైన్స్, కంప్యూటర్ లేబరేటరీలు ఉన్నత తరగతులకు రెగ్యులర్ అకడమిక్స్‌తో పాటు ఐఐటి ఫౌండేషన్, మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్స్‌పై శిక్షణ
- డిజిటల్ కంటెంట్ ద్వారా విద్యా బోధన
- ప్రీ ప్రైమరీ తరగతుల కోసం లీడ్ పబ్లికేషన్స్ సిరీస్ నుండి ఫొనెటిక్ శబ్దాలతో డిజిటల్ కంటెంట్ విద్యా బోధన
- స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్, ఆన్‌లైన్ తరగతులు
- సమీపంలోని గ్రామాలు పట్టణాల నుంచి పాఠశాలకు బస్సు సౌకర్యం
- విధేయత, విశ్వసనీయత, నిబద్ధత అంకితభావంతో పనిచేసే స్కూల్ మేనేజిమెంట్ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది.

సాయి వినీత్ విద్యాసంస్థ

గుణాత్మక విద్యా బోధనకు 'సాయివినీత్' పెద్దపీట

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

మండలంలోని పూండి గోవిందపురం ఉద్దానం సిగలో విలువలతో కూడిన విలువైన విద్యా సంస్థగా సాయి వినీత్ విద్యా సంస్థలు పేరు మారుమ్రోగుతుంది. ఈ ప్రాంతంలో పదో తరగతి తరువాత ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, దీనివల్ల బాల్య వివాహాలు జరిగి ఆడపిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని గ్రహించిన వైద్యులు చాపర లీల, కోదండరావు దంపతులు 2006లో కొత్తకోట అప్పన్న ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన సాయి వినీత్ విద్యా సంస్థలను ప్రారంభించారు. ముందుగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి బాలికల విద్యపై దృష్టి కేంద్రీకరించారు. ఉద్దాన ప్రాంతంలో ప్రతి గ్రామానికీ వెళ్లి బాలికల విద్యపై అవగాహన కల్పించారు. అనతికాలంలోనే వారు అనుకున్న విధంగా సామాజికంగా కుటుంబ దృక్పథాల్లో మార్పు వచ్చి పెద్ద సంఖ్యలో ఆడపిల్లలు ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకోవడం శుభపరిణామంగా కనిపించింది. వైద్య పరంగా ఎంతో సేవ చేస్తున్న తమకు విద్యాపరంగా కూడా సేవ చేయడానికి అవకాశం వచ్చిందని వైద్య దంపతులు భావించారు. తాము నివాసం ఉంటున్న ఊరుతో పాటు ఉద్దాన ప్రాంత అభివృద్ధికి విద్య చక్కటి మార్గంగా భావించారు. ఇందుకోసం పూర్తిస్థాయిలో విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీచాపార మాధవరావు ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో పాఠశాల విద్య, డిగ్రీ, డైట్ కళాశాల ఏర్పాటు చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఐదెకరాల సువిశాల ప్రాంగణంలో సువిశీలమైన తరగతి గదులతో జిల్లాలోనే వాతావరణ కాలుష్యం లేని ఏకైక విద్యా సంస్థగా నిలిచింది. నిబద్ధత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం అందిస్తున్న నాణ్యమైన గుణాత్మక విద్యకు పెట్టింది పేరుగా సాయి వినీత్ విద్యా సంస్థలు ఉద్దాన ప్రాంత ప్రజల మన్ననలను పొందుతుంది. ఉద్దాన తీర, పల్లపు ప్రాంతాల ప్రజల ఆదరణతో విద్యాసంస్థ మరింత ఉత్తేజంతో ముందుకు దూసుకుపోతుంది. అధునాతన పరికరాలతో కూడిన కంప్యూటర్, ల్యాబ్‌సైన్స్, ల్యాబ్ డిజిటల్ క్లాస్ రూమ్‌లు, లైబ్రరీ, ఆటపాటలకు అనువైన ఆట స్థలం, రోజూ యోగా, డ్రిల్స్ సిసి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంది. నాలుగో తరగతి నుంచి డిగ్రీ వరకు బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ సదుపాయం నిరంతర వైద్య సదుపాయం ఈ పాఠశాల ప్రత్యేకతలు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంసెట్ జెఇఇ మెయిన్స్, ఐఐటి, నీట్ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. డిగ్రీ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులు, నవోదయ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

‘శ్రీసాయి’ విజేతల విద్యా నిలయం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

1999లో స్థానిక నారాయణ తిరుమల ప్రధాన అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసాచార్యులు, బొడ్డేపల్లి జగన్నాథరావు (విశ్రాంత బోటనీ ప్రొఫెసర్, ఆర్ట్స్ కాలేజ్), గంటి సూర్యారావు మాస్టారు మహోన్నత, ఆశయంతో ప్రారంభమైన శ్రీసాయి విద్యా మందిర్ నేటికి 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని రజతోత్సవ సంరంభానికి సిద్ధమవుతోంది. నగరంలోని పి.ఎన్.కాలనీ ఎనిమిదో లైన్‌లో ఉండే ఈ స్కూల్ ఎన్నో విజయాలకు చిరునామా. విజయ పథంలో దూసుకుపోతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాణిస్తుంది. చదువు అంటే కేవలం మార్కులు, ర్యాంకులు కాదు. వ్యక్తిత్వ వికాసం, విలువలతో కూడిన జ్ఞాన సముపార్జన అత్యంత అవసరమని గుర్తించి అందు కనుగుణంగా విద్యా ప్రణాళికలు అమలు చేస్తోంది. విద్యను వ్యాపారంగా చూస్తున్న ప్రస్తుత రోజుల్లో, నామ మాత్రపు ఫీజులు, నిరు పేద విద్యార్థులకు రాయితీలు పూర్తి మినహాయింపు ఇస్తున్న పాఠశాల. నివసించే ఇంటిలో పేదరికం, తినే తిండిలో పేదరికం, ధరించే దుస్తుల్లో పేదరికం అడ్డు పడొచ్చు... కానీ, విద్యార్థి చదువుకోవడానికి, విద్యాభివృద్ధికి పేదరికం ఎప్పటికీ అడ్డుకాకూడదన్న తనపనతో తన వంతు కృషి చేస్తున్న కరస్పాండెంట్ లక్ష్మణరావు మాస్టారు ఆధ్వర్యాన అప్రతిహతంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న శ్రీసాయి విద్యా మందిర్‌పై ప్రత్యేక కథనం

ఒత్తిడి లేని చదువులు

విద్యార్థులందరికీ ఒత్తిడి లేని, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే తొలి ధ్యేయం. ఓ సాధారణ స్థాయి నుంచి ఈ స్థాయికి ఎదిగిన మాస్టారి ప్రస్థానం అనితరం సాధ్యం. శ్రీసాయి విద్యా మందిర్ అధినేత లక్ష్మణరావు మాస్టారు ఓ చిన్నస్థాయి రైతు కూలి నేపథ్యం కోటబొమ్మాళి మండలం డుప్పలపాడు మారుమూల కుగ్రామం నుంచి వచ్చి నేడు ఈ శ్రీసాయి విద్యా మందిర్ ఎన్నో ఉన్నత విలువలకు ఆనవాలుగా మార్చారు. ఇక్కడి నుంచి చదువుకుని వెళ్లిన విద్యార్థులు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. క్రమశిక్షణ, నమ్మకం ఆత్మవిశ్వాసంతో కూడిన సున్నిత నిర్వహణ, విలువలతో కూడిన బోధనతో పాటే నిరంతరం విద్యార్థి విషయమై పర్యవేక్షణ అన్నది శ్రీసాయి విద్యా మందిర్ ప్రత్యేకం. విశిష్ట లక్షణం. అదే ఈ సంస్థ ఎదుగులకు, అనితర సాధ్యమైన ఫలితాల సాధనకు

శాంతి, లక్ష్మణరావులకు అవార్డు అందజేస్తున్న ఎస్ఇఆర్‌టి డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి (ఫైల్)

దోహదం. అదే ఈ సంస్థ విజయాలకు, విజయ పరంపరకు సోపానం. ఈ ఏడాది విడుదలైన పదో తరగతి ఫలితాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఒక మంచి స్థాయిలో నిలిచిందీ పాఠశాల. ఇక్కడి నుంచి పదో తరగతికి హాజరైన విద్యార్థులంతా ప్రథమ శ్రేణిలో శతశాతం ఉత్తీర్ణత సాధించి ప్రయివేటు పాఠశాలల జాబితాలో ఉన్నత స్థానాన్ని మరోమారు సుస్థిరం చేశారు. జిల్లాకు మకుటాయమానంగా నిలిచారు. ఒకనాడు పి.ఎన్.కాలనీ ఏడో లైనులో చిన్న రేకుల షెడ్డులో ప్రారంభమైన పాఠశాల నేర్పేదిదే మరి! నేర్చుకోవడం... తెలుసుకోవడం.. విజ్ఞానాన్ని సముపార్జించడం... వికాస గతులను విస్తరించడం... విద్యార్థుల మనోగతాన్ని అర్థం చేసుకోవడం... విద్యార్థుల నడవడిని తీర్చిదిద్దుతూ బోధన. వీటితో పాటు నమ్మిన విలువలను ఆచరించడం.. ఆదర్శనీయం అనుకున్నవి.. ఎల్లవేళలా నలుగురికీ చాటి చెప్పే విధంగా నిరూపించడం ఇవన్నీ శ్రీసాయి విద్యా మందిర్ ప్రత్యేకతలు. ఓ సాధారణ స్థాయి విద్యార్థిని సైతం నిరంతర పర్యవేక్షణలో భాగంగా ఉన్నత స్థాయి విద్యార్థితో పోటీపడే విధంగా తీర్చిదిద్దడం ఈ పాఠశాలకే సాధ్యం. ముఖ్యంగా ఒత్తిడి ఉండదు. తల్లిదండ్రులను తలపించే విధంగా ప్రతి విద్యార్థీ విషయంలో కేరింగ్ ఉంటుంది. పేరెంట్ ఫ్రెండ్లీగా స్కూల్ ఉంటుంది. బోధన అంతా నిష్ణాతులైన అధ్యాపకులతోనే సాగుతుంది. ఓటమి భయాలు ఏమీ దరిచేరనివ్వని బోధన ఉంటుంది. ఆత్మవిశ్వాసానికి ప్రతీకలుగా నిలిచే విద్యార్థులుగా ఈ ప్రాంగణం నుంచి వెళ్లిన వారు భవిష్యత్ కాలాన మరింతగా రాణించి, తమపై తల్లిదండ్రులు, గురువులు ఉంచిన నమ్మకానికి నిదర్శనమైన నిలుస్తుండడం అభినందనీయం.

27 ఏళ్ల వయసులో 1998 డిఎస్‌సికి ఎంపికై కూడా ఉద్యోగం చేజారడంతో బూరగాపు లక్ష్మణరావు మాస్టారు తన గురువు శ్రీబలివాడ మల్లేశ్వరరావు ఇచ్చిన తనదైన ఆత్మవిశ్వాసంతో ప్రారంభించిన ఈ పాఠశాల ఎందరినో ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దింది. అలానే ఎందరో నిరుద్యోగులకు ఉపాధినీ కల్పిస్తూ... తను బతుకుతూ, మరొకరికి జీవనోపాధి ఇవ్వడం అన్నది ఇవాళ తనకెంతో ఆనందంగా ఉన్న విషయమని లక్ష్మణరావు అంటారు. లివ్ అండ్ లెట్ లివ్ అనేదే తన మోటో అని చెబుతారు. ఉపాధ్యాయుడు ఆదర్శంగా ఉంటేనే పిల్లల నడవడిని కూడా నిబద్ధతతో తీర్చిదిద్దగలరని పదే పదే చెబుతారు. నిబద్ధతకు ప్రాధాన్యం ఇస్తూ, పాఠశాల నిర్వహణలో సమయ పాలన, అలానే విద్యార్థుల అభ్యసన ప్రగతి అన్నవి ఎప్పటికిప్పుడు చూస్తూ మరెందరి వికాసానికో బాధ్యత వహించడం అన్నది సుకృతంగా భావిస్తున్నానని అంటారాయన.

ఉద్యోగం ఉంటే ఒక్కరికే బతుకు.. ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఉపాధి మార్గం వెతికితే అది కొందరికి ఆలంబన. ధైర్యం. పట్టెడన్నం పెట్టే క్రతువు నిర్విఘ్నంగా సాగాలి. అయితే అది అనుకున్నంత సులువు కాదు. ఆ రోజు ప్రభుత్వ కొలువే పరమావధి అనుకుంటే ఈ రోజు ఇంతటి మంచి ప్రాంగణ నిర్మాణం సాధ్యం కాదు. అసలీ కల అన్నది లేకుంటే ఎప్పుడో లక్ష్మణరావు మాస్టారు తన ఊరికో, తన ఇంటికో, తన వీధికో పరిమితమైపోయేవారు. మాస్టారు కొన్ని కలలనే పెట్టుబడి రూపంలో పెట్టారు. ఆశయాలను సాధించాలన్న తపనతో, ఏకైక లక్ష్యంతో సాగారు. కలలను సుసాధ్యం చేసుకుని వేల కుటుంబాల్లో విజ్ఞాన వెలుగులు నింపారు.

ఉద్యోగం పొందడం కంటే ఉన్నతోద్యోగులను, ఉన్నత వ్యక్తులను తీర్చిదిద్దే ఓ ఛాంపియన్స్ కార్ఖానాను రూపొందించాలన్నది మాస్టారి సంకల్పం. పెద్దగా నిధులు లేవు. కుటుంబ నేపథ్యం అంత కన్నా లేదు. ఓ వ్యవసాయ కూలి కుటుంబం నుంచి వచ్చిన ఆయన అనుకున్నదే తడవుగా రేకుల షెడ్డులో పి.ఎన్.కాలనీ ఏడో లైన్‌లో శ్రీసాయి శిశు మందిరం ఏర్పాటు చేశారు. 36 మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభించిన అతి నిరాడంబర వ్యక్తి, అతి సాధారణ వ్యక్తి లక్ష్మణరావు మాస్టారు.

మాస్టారి మాటల్లో చెప్పాలంటే... మన శ్రీసాయి విద్యా మందిర్ నుంచి పదో తరగతి వరకు చదివి వెళ్లిన ఏ ఒక్క విద్యార్థీ సమాజంపై గానీ, తల్లిదండ్రులపై గాని, వివాహమయ్యాక కుటుంబ నిర్వహణలో గాని, వంద శాతం బాధ్యతతో ఉంటున్నారు. ఠాగూర్ సినిమాలో మాదిరిగా మా విద్యార్థులు అన్ని డిపార్ట్‌మెంట్లలో బాధ్యతాయుతంగా మెలుగుతున్నారు. ...ఇదే కదా! మా అందరి జీవిత లక్ష్యమని లక్ష్మణరావు మాస్టారు చెప్పారు.

శ్రీసాయి విద్యామందిర్ స్కూల్

గురువుల బాటలోనే...

ఓ మారుమూల గ్రామం నుంచి వచ్చిన నేను ఈ స్థితిలో ఉన్నానంటే అందుకు కారణం నా తల్లిదండ్రులు, మా పెద్దన్నయ్య. ఇంకా ఎందరో గురువులు. వారంతా నా ఉన్నతి కోరారు. నేను అందుకు అనుగుణంగా శ్రమించాను. నా గురువులు నాలాంటి వారినెందరినో సమాజానికి అందించి ఉపాధ్యాయ వృత్తికో ఔన్నత్యం తెచ్చారు. వారి బాటలో నే ఇవాళ నేనూ, నాతో సహా మా సిబ్బంది కొనసాగుతున్నాము. మా అందరి ఉన్నతికీ నిరంతరం తోడ్పాటు అందించే సిబ్బందికి, తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు, పి.ఎన్.కాలనీ పరిసర వాసులకు ఈ నూతన విద్యాసంవత్సర ఆరంభ వేళ శుభాకాంక్షలు.

- బూరగాపు లక్ష్మణరావు మాస్టారు,
శ్రీసాయి విద్యాసంస్థల అధినేత

ఆదర్శనీయ ప్రస్థానం

లక్ష్మణరావు మాస్టారిది ఆదర్శనీయ ప్రస్థానం. మేం కోరుకున్న జీవితం మేం కోరుకున్న రీతిన విజయం అన్నవి అప్పటికప్పుడు దక్కినవి కావు. పాతికేళ్లుగా ఈ ప్రయాణం సాగుతోంది. ఈ రజతోత్సవ వేళ ఎందరెందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఆనందం దగ్గర మా కష్టమంతా దూది పింజెలా తేలిపోతుంది. మరిన్ని విజయాలు అందుకోవాలన్న నిరంతర తపనే ఈ సంస్థను ముమ్ముందుకు నడిపిస్తోంది. త్వరలో మరిన్ని శాఖల రూపకల్పన సంకల్పం తీసుకోనుంది. గురువులు అందరికీ మా సంస్థ తరఫున అభినందనలు.

- లక్ష్మి, అధినేత్రి, శ్రీసాయి విద్యాసంస్థ

పాన్ ఇండియా ఉపాధ్యాయులతో

‘ఎన్ఇఆర్’లో ఉత్తమ బోధన

ప్రజాశక్తి - రణస్థలం రూరల్

ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అసాధారణమైన పాన్ ఇండియా ఉపాధ్యాయుల బృందంతో త్తమమైన విద్యను అందిస్తున్నామని ఎన్ఇఆర్ స్కూల్ చైర్మన్, ఫౌండర్ నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. సిబిఎస్ఇ పాఠ్యాంశాల్లో అపారమైన అనుభవంతో, వారు తరగతి గదికి జ్ఞానం, నైపుణ్య సంపదను అందిస్తారని ఆశిస్తున్నాం. అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడానికి, విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి, సమగ్ర అభివృద్ధికి భరోసా ఇవ్వడానికి కట్టుబడి ఉన్నారు. పాన్ ఇండియా టీచింగ్ ఫ్యాకల్టీ విలువైన సహకారాన్ని విద్యార్థులందరూ పొందుతారని ఆకాంక్షిస్తున్నాం.

ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సువిశాలమైన ఐదెకరాల ప్లేగ్రౌండ్, క్రీడలకు మణిమకుటంగా ఆయన అభివర్ణించారు. మా విద్యార్థులు ఫుట్‌బాల్, క్రికెట్, చెస్, వాలీబాల్, టెన్నిస్, అథ్లెటిక్స్‌తో సహా అనేక రకాల క్రీడా కార్యకలాపాలను ఆనందిస్తున్నారని తెలిపారు. అనుభవజ్ఞులైన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లచే మార్గనిర్దేశం చేయబడిన అంకితమైన కోచ్‌లతో, క్రీడాస్ఫూర్తి, జట్టు కృషికి, వ్యక్తిగత ఎదుగుదల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. సుసంపన్నమైన ల్యాబ్‌ల్లో ప్రయోగాత్మకంగా నేర్చుకునే, ప్రపంచాన్ని అన్వేషించేలా విద్యార్థులకు శిక్షణనిస్తున్నామన్నారు. అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ల నుంచి ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ కోసం ప్రత్యేకమైన ల్యాబ్‌ల వరకు, విద్యార్థులకు వారి శాస్త్రీయ ఉత్సుకతను వెలికితీసేందుకు సరైన వేదికను ఎన్ఇఆర్ స్కూల్ అని అన్నారు.

అత్యాధునిక పరికరాలు, వనరులతో ప్రయోగాలు

ఎన్ఇఆర్ స్కూల్

చేయడానికి, డేటాను విశ్లేషించడానికి, సైన్స్ తాలుకా అద్భుతాలను ఆవిష్కరించడానికి యువకులను శక్తివంతం చేస్తున్నామని అన్నారు. ఆవిష్కరణల స్పార్క్‌ను వెలిగించి, భావి శాస్త్రవేత్తలను తయారు చేస్తున్నామన్నారు.

ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విశాలమైన, ఎయిర్ కండిషన్డ్ క్లాస్‌రూమ్‌ల్లో సౌకర్యం, ఆధునికత సారాంశాన్ని అనుభవించేలా కృషి చేస్తున్నామని అన్నారు. అత్యాధునిక డిజిటల్ బోర్డులు, హాయిగా ఉండే ఫర్నిచర్‌ను అమర్చామన్నారు. తరగతి గదులు విద్యార్థులకు సరైన అభ్యాస వాతావరణం, సాంకేతికత, సౌకర్యాలు కచ్చితమైన మిశ్రమంతో, ఆకర్షణీయమైన, లీనమయ్యే విద్యా అనుభవాన్ని అందిస్తున్నామని అన్నారు. హాస్టళ్లలో పౌష్టికాహార ఆహారాన్ని అందించి ఇంటి మరచిపోయేలా సేవలందిస్తుమని చెప్పారు. పోషకమైన భోజనం వారు శారీరక, మానసికంగా వృద్ధి చెందడానికి అవసరమైన శక్తిని అందిస్తున్నామన్నారు. వైద్య సంరక్షణ, అదనపు తరగతుల కోసం సాయంత్రం బోధనా, యోగా శారీరక విద్యపై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నామని అన్నారు. విద్యార్థుల మొత్తం శ్రేయస్సు, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

అత్యుత్తమ ఫలితాలతో ‘శ్రీకుమార్’ విజయదుందుభి

ప్రజాశక్తి- సోంపేట

ప్రారంభించిన మొదటి సంవత్సరం నుంచే ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు పొందుతూ ఉద్దానంలోనే మంచి జూనియర్ కళాశాలగా పేరు తెచ్చుకుంటుంది సోంపేటలోని శ్రీకుమార్ జూనియర్ కళాశాల. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, విద్యార్థుల బంగారు భవిష్యత్ లక్ష్యంగా పనిచేస్తున్న కళాశాల యజమాన్యం వెరసి విద్యార్థులకు మంచి ఫలితాలను అందిస్తున్నాయి. 2021లో తొలిసారిగా తరగతులు ప్రారంభించి తొలి ప్రయత్నంలోనే 2022 మార్చి ఇంటర్ ఫలితాల్లో కళాశాలకు చెందిన ఎ.కవిబాబు రాష్ట్రస్థాయిలో అత్యధికంగా ఎంపిసి గ్రూపులో 466/470 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు సొంతం చేసుకున్నాడు. అలాగే 19 మంది విద్యార్థులు 460కి పైబడి మార్కులు సాధించారు. బైపిసి గ్రూపులో పూజ ప్రధాన్ అత్యధికంగా 433/440 మార్కులు సాధించింది. ఇలా తొలి అడుగే ఘనంగా ఆరంభించిన శ్రీకుమార్ కళాశాల దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చెందుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. 2023 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కళాశాలకు చెందిన మనీషా 988/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. అలాగే బైపిసి గ్రూపులో పూజ ప్రధాన్ అత్యధికంగా 986/1000 మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిఇస గ్రూపులో గుడియా దీప 460/470, వై.కావ్య 460/470, బైపిసి గ్రూపులో బి.శ్రావ్యశ్రీ 417/440 మార్కులతో సోంపేట టౌన్ టాపర్స్‌గా నిలిచారు. కళాశాలలో విద్యార్థులకు వార్షిక పరీక్షలతోపాటు ఎంసెట్, జెఇఇ, నీట్, డైట్ సెట్, డిఫెన్స్ కోచింగ్ అందిస్తూ విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు.

ఉత్తమ బోధనకు ‘వివేకానంద’ చిరునామా

సోంపేట: క్రమశిక్షణతో కూడిన ఉత్తమ బోధనకు చిరునామాగా నిలుస్తోంది సోంపేటలోని వివేకానంద విద్యా కేంద్ర శిశు మందిర్ పాఠశాల. 39 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంగల పాఠశాల యజమాన్యం ఆధ్వర్యాన నడుస్తూ... పరిసర ప్రాంత విద్యార్థుల ప్రగతికి దోహదపడుతున్న విద్యాసంస్థగా పేరుగాంచింది. నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేస్తూ... నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అవసరమైన ఐఐటి ఫౌండేషన్ కోర్సులను సైతం ఆరో తరగతి నుంచి అందుబాటులోకి తెచ్చింది. విసాలమైన భవన సదుపాయం, ఫర్నిచర్, విద్యార్థులకు లాబ్ సదుపాయం కల్పించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ అందించడం ఇక్కడ ప్రత్యేకత. వారానికి ఒకసారి యోగా శిక్షణతో పాటు విద్యార్థులు ఎంచుకున్న క్రీడల్లో తర్ఫీదును ఇస్తూ వారిని మానసికంగా సైతం దృఢంగా చేయడం ఒక అలవాటుగా మార్చుకున్నారు. ఈ విద్యా సంస్థలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 32 మంది విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు 500లకు పైబడి మార్కులు సాధించారు. శ్రీవల్లి 554/600, జగదీష్ 539/600, ఆర్.పుణ్యవతి 533/600 అత్యధికంగా సాధించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులే కాకుండా విద్యార్థుల ప్రగతిజయంగా పాఠశాల నిర్వహిస్తున్న యజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు తమ సహకారం అందించాలని కోరుతున్నారు.

సుందరదుర్గ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి Ph: 08942-277947
GNANAJYOTHI
జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాల
పాతబస్టాండ్ - నరసన్నపేట
I-con Academy
2023 ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సం॥ ఫలితాలలో Town 1st సాధించిన మా విద్యార్థులు
463 / 470 M.P.C EM V. Saicharan H.T.No 2301125568
988 / 1000 M.P.C EM Y. Someswara Rao H.T.No 2301225322
988 / 1000 M.P.C EM T. Likitha H.T.No 2301225996
988 / 1000 M.P.C EM G. Mounika H.T.No 2301225710

విధి నిర్వహణలో

అలసత్వం వద్దు

డిప్యూటీ డిఇఒ జి.పగడాలమ్మ

టెక్కలి : ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి గార పగడాలమ్మ అన్నారు. 'ప్రజాశక్తి'తో ఆమె మాట్లాడుతూ విద్యాసంవత్సరం ఆరంభం నుంచే ఉపాధ్యాయులు తమ జాబ్ ఛార్టుని పక్కాగా ఆమలు జేయాలన్నారు. ప్రతిఒక్క ఉపాధ్యాయులూ పాఠ్యాంశ ప్రణా ళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది 9వ తరగతి విద్యార్థులకు మారు తున్న పుస్తకాలపై ఉపాధ్యాయులు ముందుగా సమీక్షించుకుని వాటిని అవగాహన చేసుకుని బోధనలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. కొత్తగా చేరే విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు.

ప్రభుత్వం పంపిణీ చేసిన జెవికె కిట్లు పాఠశాలలకు సరఫరా చేశామని తెలిపారు. పాఠశాలలు తెరిచిన నాటి నుంచే విద్యార్థులకు అందించి వాటిని వినియోగించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో మొదటి స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ ఏడాదీ పది ఫలితాల్లో అగ్రస్థానం సాధించడానికి ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో చేపడుతున్న పనులపై మరింత శ్రద్ధ చూపాలని చెప్పారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలన్నారు.

2022 - 23 విద్యా సం॥లో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో
టెక్కలిలో టాప్‌ఫస్ట్ సాధించిన వారిలో మా ఆణిముత్యాలు
Ravindra Bharathi School
రవీంద్ర భారతి స్కూల్
నర్సరీ నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీషు మీడియం)
టెక్కలి, శ్రీకాకుళం
సెల్ : 8096909691, 8096952208
586/600 K.BHASWINI
586/600 K.CHARAN
584/600 J.HARSHITHA
580/600 P.SRISANTH
569/600 K.JEEVAN
568/600 A.BHUVANAKRUTHI
29 మంది స్టూడెంట్స్‌లో 12 మంది 550 దాటి
జిల్లాలో సత్తా చాటిన రవీంద్ర భారతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణతలో టెక్కలిలో విజయఢంకా మోగించి
ఇంతటి ఘన విజయాన్ని సాధించిన మా విద్యా కుసుమాలకు వారి తల్లిదండ్రులకు మా శుభాకాంక్షలు

శ్రీ చాపర మాధవరావు ఎడ్యుకేషనల్ సొసైటీ
సాయి వినీత్ విద్యా సంస్థలు
(Recognised by Govt. of A.P.)
DAY & RESIDENTIAL
పూండి, పి.యం.పురం రోడ్, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా
స్కూల్ 9294949991
జూనియర్ కాలేజ్ 9294949993
డిగ్రీ కాలేజ్ 9294949995
DIET
డా॥ చాపర కోదండరావు, MBBS
డా॥ లీల Deputy. DM&HO(VR)
డా॥ చాపర సాయి వినీత్, MBBS.,MD(Paed)
ప్రిన్సిపాల్: అన్నెపు కైలాసరావు, MS.c.,B.Ed
అడ్మిషన్లు జరుగుచున్నవి త్వరపడండి.
08945 - 247666

CBSE
Oakland International School
Temburu Road, Tekkali
STRIVE TO ACHIEVE
Fully Conditioned Campus.
I.I.T. & NEET FOUNDATION
PLAY ZONE KINDER GARDEN
SCIENCE LABORATORY
LIBRARY
COMPUTER LABORATORY
CCTV SURVEILLANCE
MATHS LAB
ADMISSIONS OPEN
Principal MALLA MADHU LATHA (MA. Hindi) 9398193812
Correspondent MALLA NIHARIRA B.Tech. 9391584214

Estd. 1999 Under the management of SRI LAKSHMI NARAYANA EDUCATIONAL SOCIETY - Srikakulam-5
9441267359
8639361653
SRI SAI VIDYA MANDIR SSVM SCHOOL SRIKAKULAM
శ్రీ సాయి విద్యామందిర్
SRI SAI VIDYA MANDIR
(Recognised by the Govt. of Andhra Pradesh) (SSVM LEAD SMART SCHOOL)
P.N. Colony, 8th Lane, Srikakulam-5
Email : ssvmtechnoschool1@gmail.com
The Digital International Tieup
NAVODAYA SAINIK SCHOOL SPECIAL BATCH (3rd, 4th, 5th) each section 25 only
IIT ICON BATCH 6th - 10th Each section 30 only
స్థాపించిన నాటి నుంచి (గత 24 సం॥లుగా) ప్రతి సంవత్సరం SSC ఫలితాలలో శత శాతం ఉత్తీర్ణతా పరంపర కొనసాగిస్తున్న మన SSVM స్కూల్
2022-23 లో కూడా అందరూ ప్రథమ శ్రేణిలో 100% ఉత్తీర్ణత
582/600 ఎం. భవ్యశ్రీ 2023
579/600 పి. సమీరా 2022
ఎస్.ఎస్.సి. ఫలితాలలో విజయ దుందుభి మోగించిన మా ఆణిముత్యాలు
ADMISSIONS ARE IN PROGRESS
HOSTEL FACILITY
SCHOOL BUS FACILITY
ధన్యవాదములతో..
మేనేజ్‌మెంట్ & స్టాఫ్
Chief Advisor of our school SRI BODDEPALLI JAGANNADH RAO M.Sc., M.Phil, B.Ed. Rtd. Botany Lecturer, Srikakulam
Advisor of our school SRI GANTI SURYARAO Most Experience in Elimentary Education
Secretary Smt. S. LAKSHMI B.A.,B.Ed.,D.Ph.
Director / Principal Sri B. LAKSHMANA RAO M.Com., M.A. (Eng.), B.Ed.